https://www.sreechakranews.com

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 250 | కర్నూలు | ఆదివారం,25-10-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

ఆకాశాన్నంటుతున్న సన్న బియ్యం ధరలు..

- సామాన్యుడి వంటింటిపై ధరల పిడుగు!
- నాలుగు రోజుల్లోనే బస్తాపై రూ.300 పెరుగుదల..
- పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం
- ఎల్‌నినో ప్రభావంపై ఆందోళనలు..
- సన్న వడ్ల నిల్వలే కారణమా?
- ధరల నియంత్రణపై ప్రభుత్వ చర్యల కోసం ఎదురుచూపులు

(డా.కె.హరినాథ రెడ్డి)

ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలకు సన్న బియ్యం ధరలు మరో భారంగా మారుతున్నాయి. ఒకప్పుడు నెలవారీ కుటుంబ బడ్జెట్‌లో సాధారణ ఖర్చుగా భావించిన బియ్యం కొనుగోలు ఇప్పుడు ఆర్థిక భారంగా మారుతోంది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, చిరుద్యోగులు, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు బియ్యం ధరల పెరుగుదలతో ఆందోళన చెందుతున్నాయి. తాజాగా సన్న బియ్యం ధరలు భారీగా పెరిగాయన్న సమాచారం వినియోగదారుల్లో కలవరం రేపుతోంది. అందుబాటులో ఉన్న ధరల వివరాల ప్రకారం, జైశ్రీరాం రకం సన్న బియ్యం క్వింటాలు ధరరూ.9,200కు చేరగా, సాధారణ బియ్యం బస్తా ధర రూ.2,300కు పెరిగింది. ముఖ్యంగా కేవలం నాలుగు రోజుల్లోనే బస్తాపై రూ.300 పెరుగుదల నమోదైనట్లు సమాచారం. ఇంత తక్కువ వ్యవధిలో ధరలు పెరగడం వినియోగదారుల కొనుగోలు శక్తిపై ప్రభావం చూపుతోంది. అయితే ఈ ధరలు ఏ ప్రాంతంలోని మార్కెట్‌కు, ఏ బరువు బస్తాకు సంబంధించినవో అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. ధరల పెరుగుదలకు కారణాలేమిటి? ప్రస్తుతం సన్న బియ్యం ధరలు పెరగడానికి పలు అంశాలు కారణమవుతున్నట్లు మార్కెట్ పరిణామాలు సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం, పంట సాగు విస్తీర్ణంపై ప్రభావం, రాబోయే దిగుబడులపై అనిశ్చితి, మిల్లర్లు మరియు వ్యాపారులు ముందు గానే ధాన్యం కొనుగోలు చేయడం వంటి అంశాలు ధరలపై ఒత్తిడి పెంచుతున్నాయి. అక్టోబర్‌లో వెలువడిన నివేదికలు కూడా సన్న బియ్యం ధరల పెరుగుదలకు సరఫరాపై ఆందోళనలు, పెరిగిన ధాన్యం కొనుగోలు ధరలు కారణమవుతున్నాయని పేర్కొన్నాయి. ఎల్‌నినో ప్రభావం.. దిగుబడులపై అనిశ్చితివాతావరణ పరిస్థితుల్లో మార్పులు, తక్కువ వర్ష పాతం కారణంగా వ్యవసాయ రంగంలో అనిశ్చితి నెలకొంది. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వరి దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలు మార్కె ట్‌లో ఆందోళనకు కారణమవుతున్నాయి. పంట దిగుబడులు తగ్గుతాయనే అంచనాలతో వ్యాపారులు ముందుగానే ధాన్యం కొనుగోలు చేయడం, నిల్వలు పెంచుకోవడం వల్ల

అల్లూరి జిల్లాలో పేలుడు ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా..

ఐదుగురి మృతిపై విచారణకు ఆదేశం

అమరావతి, అక్టోబర్ 24:(శ్రీచక్ర) ఏఎస్ఆర్ జిల్లాలో పేలుడు ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట సమీపంలో వాహనంలో పేలుడు సంభవించి ఐదుగురు మృతి చెందిన ఘటనపై పవన్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వాహనంలో పేలుడుకు గల కారణాలను ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అభివృద్ధి పనుల నిమిత్తం టిప్పర్ వాహనంలో డీజిల్ తరలిస్తున్న సమయంలో మరో వాహనాన్ని ఢీ కొట్టడం కారణంగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్టు డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరించారు.

స్థానిక ఎన్నికలను ఆపేందుకు 59 పిటిషన్లు..

వైసీపీపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

అమరావతి, అక్టోబర్ 24:(శ్రీచక్ర) ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీర్పు ఆధారపడి ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రౌడీయిజం, నేరాలు చేసే వారిని ఎవరు హర్షించరన్నారు. పదేళ్లుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు నివలీబి శ్రీవలవశ్రీకు వెళ్లాయని తెలిపారు. 'ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని నేను కంట్రోల్ చేశా.. నా లైఫ్‌ను కూడా రిస్క్ పెట్టి మరీ చేశాను' అని వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో నెల రోజుల పాటు కర్ఫ్యూ ఉందని.. అప్పట్లో తాను సీఎంగా ఉన్నప్పుడు పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి హైదరాబాద్ ప్రశాంతంగా ఉందని చెప్పుకొచ్చారు.

ఏపీని పునర్నిర్మించాం.. బ్రాండ్ ఇమేజ్ పెంచాం: ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు వస్తే అధిగమించి వెళ్లామని ముఖ్యమంత్రి అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఏపీలో అరాచకం రాజ్యమేలిందని సీఎం విమర్శించారు. ఎన్ని రకాల అరాచకాలు చేయాలో అన్నీ చేశారన్నారు. తనకు కూడా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇటువంటి అరాచకాల వల్లే 2024లో ప్రజలు తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. చివరకు గొడ్డలి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లు ఇచ్చి పక్కన కూర్చోపెట్టారని తెలిపారు. ఏపీని పునర్నిర్మాణం చేశామని.. బ్రాండ్ ఇమేజ్ పెంచామని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు ఏర్పాటు చేశామన్నారు. రాయలసీమ రైజింగ్, ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 96 కేంద్ర పథకాలకు వచ్చిన నిధులను మళ్లించారని.. తాము వచ్చాక వాటిని సరిదిద్దామని వెల్లడించారు. స్థానిక ఎన్నికలు పెట్టకపోతే కేంద్రం 16వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు రావన్నారు. అవి రాకపోతే స్థానిక సంస్థల్లో అభివృద్ధి జరగదని వివరించారు.

క్రిమినల్ మనస్తత్వంతోనే అల్లర్లు..: స్థానిక ఎన్నికలు ఆపాలని 59 పిటిషన్లు వేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లను అమలుచేశామన్నారు. ఎక్కడ బీసీలు ఉంటే అక్కడ బీసీలకు సీట్లు ఇచ్చామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తున్నామని.. కరవును సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. ఇవి చేసుకుంటూ పోతుంటే వైసీపీ అడ్డుపడుతుందని.. గత రెండున్నరేళ్లలో వీళ్లు జిల్లాలకు వెళ్లి అరాచకాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడ్డారని.. నాఎఖీ వచ్చిన తర్వాత ఎన్నికలు పెట్టాలని కోర్టుకు వెళ్లారని ఫైర్ అయ్యారు. వాళ్లకు ఉన్న క్రిమినల్ మనస్తత్వంతో రాష్ట్రంలో అల్లర్లు సృష్టించారని అన్నారు. సాక్షాత్తు ఒక ఎంపీ వాహనాలను పంపి టీడీపీ కార్యకర్తలను తొక్కించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

పథకం ప్రకారమే హింస..: ఏపీలో అనేక ప్రాంతాలలో ఒక పథకం ప్రకారం హింస సృష్టించారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటిలో మాజీ ఎమ్మెల్యే.. పంజాబ్ నుంచి క్రిమినల్స్, మారణాయుధాలు తీసుకువచ్చి అరాచకం చేశారన్నారు. దర్శిలో వైసీపీ చేసిన అరాచకం, పోలీసులపై జరిపిన దాడిని ప్రజలు అందరూ చూశారన్నారు. పులివెందుల, పుంగనూరు, రాయచోటి, దర్శి వంటి పలు ప్రాంతాలలో జరిగిన అరాచకాలు కూడా ప్రజలకు తెలియాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు

బీజేపీ ఆపరేషన్ తెలంగాణ: మోదీ-షా బిగ్ స్కెచ్, ఇక నుంచి..!!

ఢిల్లీ అక్టోబర్ 24:(శ్రీచక్ర) కేంద్రంగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణాలో మూడేళ్లు పూర్తవుతోంది. దీంతో.. వచ్చే ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ కొత్త వ్యూహాలు సిద్దం చేస్తోంది. బీఆర్ఎస్ తిరిగి బలోపేతం కావాలని ప్రణాళికలు సిద్దం చేస్తోంది. త్వరలో జరిగే గ్రేటర్, ఖైరతాబాద్ ఉప ఎన్నిక నుంచి కొత్త రాజకీయం మొదలు కానుంది. ఇందు కోసం ప్రధాని మోదీ- అమిత్ షా ద్వయం ఆపరేషన్ తెలంగాణ ప్రారంభం కోసం వ్యూహాలతో సిద్దమైంది.తెలంగాణలో మిషన్ 2028 మొదలైంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్ల కాలం పూర్తి కానుంది. ఈ క్రమంలో 2028 ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలు సిద్దం చేస్తున్నాయి. బీఆర్ఎస్ తిరిగి తామే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తోంది. అటు బీజేపీ సైతం వచ్చే ఎన్నికల పైన భారీగా ఆశలు పెట్టుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి దక్షిణాదిలో బలపడాలని భావిస్తోంది.అందులో భాగంగా తెలంగాణ, కర్ణాటక పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా - సీఎం రేవంత్ ఛాయిస్..!!

హైదరాబాద్, అక్టోబర్ 24(శ్రీచక్ర) : తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రులు పార్టీ ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ కీలక దిశా నిర్దేశం చేసారు. ఇక.. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాల పైనా స్పష్టత ఇచ్చారు. ఇక.. ఇప్పుడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా పార్టీ నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తిగా మారుతున్న వేళ.. సీఎం క్లియర్ గా సంకేతాలు ఇచ్చారు. రేసులో ఉన్నవారిలో ఉత్కంఠ పెరుగుతోంది. ఎల్‌నినో దెబ్బ, కరువు ముప్పు.. పేదలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్! తెలంగాణలో గవర్నర్ కోటా మూడు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ కానున్నాయి. ఈ సీట్ల ఖరారు పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ ఈ సీట్ల ఖరారు వేళ పార్టీ నేతలకు సంకేతాలు ఇచ్చారు. సామాజిక వర్గాల వారీగా ఎవరికి సీట్లు కేటాయిస్తారనేది స్పషత వస్తోంది. ఓ స్థానాన్ని పద్మశాలీలకు, మరోస్థానాన్ని ముదిరాజ్ కులస్తులకు కేటాయించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మేరకు రేవంత్ ఇచ్చిన సంకేతాలు క్లియర్ గా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల భద్రత, నేరాల కట్టడికి సీఎం

రేవంత్ రెడ్డి పిలుపు ఇక.. మూడో స్థానం కోసం పోటీ పెరుగుతోంది. సామాజిక సమీకరణాలే కీలకంగా మారాయి. తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులు సైతం ఈ మూడో స్థానం కోసం పోటీ పడుతున్నారు. కాగా.. పద్మశాలి వర్గం నుంచి కొండడా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి ఛాన్స్ దక్కుతుందని పార్టీ నేతలు చెబుతున్నారు. అదే విధంగా మరో సీటు ముదిరాజ్ వర్గానికి ఇవ్వటం దాదాపు ఖాయమైంది. అందులో భాగంగా ఈ వర్గం నుంచి నీలం మధు, ఎం. సునీత రావు వంటి నాయకులు తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారు.మూడో స్థానం కోసం ఓసీ వర్గాల నుంచి ఆర్‌టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు, గుండెపల్లి దయా సాగర్, పవన్ మల్లాది, టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు, టీశాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తదితరులు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అదే విధంగా ఎస్సీ వర్గాలకు కేటాయిస్తే సంపత్ కుమార్ కు ఛాన్స్ దక్కవచ్చని అంచనా వేస్తున్నారు. బీసీ వర్గాల నుంచి సట్టు మల్లేశం, చనగాని దయాకర్, చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, నేరెళ్ల శారద పేర్లు ప్రముఖంగా రేసులో ఉన్నాయి. దీంతో.. మూడో స్థానంలో రేవంత్ ఎవరికి అవకాశం ఇస్తారనేది ఇప్పుడు పార్టీలో ఆసక్తి కరంగా మారుతోంది. వచ్చే వారం ఈ పేర్ల పైన స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

ఏపీలో నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు

ముగిసిన నామినేషన్ల గడువు

అమరావతి, అక్టోబరు 24(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏపీ ఎన్నికల సంఘం అదనంగా ఇచ్చిన 48 గంటల గడువు పూర్తయింది. దీంతో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని వార్డులకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు అదనపు సమయం కల్పించడంతో ఆయా స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు అవకాశం లభించింది.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 18 వార్డులకు, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో 11 వార్డులకు నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే రాజంపేట మున్సిపాలిటీలో 11 వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. మైదుకూరు మున్సిపాలిటీలోనూ అన్ని వార్డులకు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నాలుగు పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు ఇచ్చిన అదనపు గడువు పూర్తవడంతో ఎన్నికల ప్రక్రియ తదుపరి దశకు చేరుకుంది.

సంపాదకీయం

జలసంరక్షణే శ్రీరామరక్ష

నీటిబొట్టును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఎడారే.. ప్రజల బాధ్యతతో పాటు ప్రభుత్వాల చిత్తశుద్ధి అవసరం! ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు లు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఇందులో ప్రధానంగా భారత్ లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలను వణికిస్తున్న అతిపెద్ద సమస్య 'ఎల్‌నినో'. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిస్థితి.. మన దేశంలో రుతుపవనాల గమనాన్ని దెబ్బతీసి, తీవ్ర కరవు పరిస్థితులకు, అకాల వర్షాలకు కారణమవుతోంది. దీనివల్ల తాగునీటి ఎద్దడి, సాగునీటి కొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా.. ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజలు సంయుక్తంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ఆకాశం నుంచి కురిసిన వర్షపు నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది.. మరోవైపు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువులు నేడు కబ్జాలకు గురవుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. అయినా మన నీటి వినియోగపు అలవాట్లలో ఆశించిన మార్పు రావడం లేదు. ఈ పరిస్థితి ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు.. మన నిర్లక్ష్యానికి కూడా అద్దం పడుతోంది. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే, నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి. తగ్గుతున్న జలవనరులు.. పెరుగుతున్న ముప్పు జలం లేనిదే జీవం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, పర్యావరణం.. ఇలా ప్రతి రంగానికీ నీరే ఆధారం. కానీ పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భజలాల అధిక వినియోగం, చెరువులు కుంటల ఆక్రమణలు, వర్షపు నీటి సంరక్షణలో నిర్లక్ష్యం జలవనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. పట్టణాల్లో కాంక్రీటు నిర్మాణాలు విస్తరించడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో సంప్రదాయ జలవనరుల నిర్వహణ బలహీనపడుతున్న ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. వర్షాలు పడినప్పుడు నీటిని నిల్వ చేసుకోలేకపోవడం, ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడటం మన జల నిర్వహణలోని లోపాలను స్పష్టం చేస్తున్నాయి. భూమిలోకి చేరుతున్న నీటికంటే బోర్లద్వారా తోడుతున్న నీరు ఎక్కువైతే భూగర్భజలాల మట్టం తగ్గిపోవడం తప్పదు. దీని ప్రభావం తాగునీటి సరఫరాపైనే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా పడుతుంది. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి. నీటి సమస్యను ప్రభుత్వం మాత్రమే పరిష్కరించలేదని, ప్రజలు మాత్రమే పరిష్కరించలేరని గుర్తించాలి. ఇరువురి భాగస్వామ్యం తప్పనిసరి. వర్షాకాలంలో ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని సేకరించి భూమిలోకి ఇంకేలా చేయడానికి ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. నీటి సంరక్షణ అంటే నీటిని తక్కువగా వినియోగించడం మాత్రమే కాదు.. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా ఉపయోగించడం కూడా. ప్రభుత్వాల బాధ్యత మరింత కీలకం. జలసంరక్షణలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా ఫలితాలు కనిపించే చర్యలు చేపట్టాలి. ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర సహజ జలవనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించి, నీరు చేరే మార్గాలను పునరుద్ధరించాలి. అవసరమైన చోట పూడికతీత చేపట్టి, చెరువుల నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు సహజంగా ప్రవహించే మార్గాలు మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో ఈ వ్యవస్థల నిర్వహణను పర్యవేక్షించాలి. ఇంకుడు గుంతలు నిర్మించడం వరకే కాకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాలి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలోని నీటి లభ్యత, వినియోగం, వృథా, భూగర్భజలాల పరిస్థితిని అంచనా వేసి స్థానిక జల ప్రణాళికలు రూపొందించాలి. తాగునీటి పైపుల లీకేజీలను త్వరగా సరిచేయాలి. నీటి సరఫరాలో జరిగే నష్టాలను తగ్గించాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని మెరుగుపరచడం అత్యవసరం. రైతులకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై అవగాహన కల్పించాలి. నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా శాస్త్రీయ సలహాలు అందించాలి. అవసరానికి మించి నీటిని పెట్టకుండా పంట అవసరాన్ని బట్టి సాగునీటిని అందించే పద్ధతులను ప్రోత్సహించాలి. చెరువులు, కుంటలు, చిన్న నీటి నిల్వ కేంద్రాలను పునరుద్ధరించి వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలి. రైతులకు సాంకేతిక సహాయం, శిక్షణ, సూక్ష్మ సేద్య పరికరాలకు తగిన ప్రోత్సాహకాలు అందించాలి. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ మురుగునీటిని శుద్ధి చేసి, తాగునీరు అవసరం లేని పారిశ్రామిక, ఇతర పనులకు ఉపయోగించే వ్యవస్థలను పట్టణాల్లో బలోపేతం చేయాలి. జలసంరక్షణకు జవాబుదారీతనం అవసరం ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడం, నిధులు కేటాయించడం మాత్రమే సరిపోదు. వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలి. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను పర్యవేక్షణలో భాగస్వాములను చేయాలి. ఈ రోజు మనం కాపాడే ప్రతి నీటి బొట్టు రేపటి తరాల జీవనానికి భరోసా కావాలి. నీటి కోసం భవిష్యత్తులో యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే, ఈ రోజే జలసంరక్షణకు నడుం బిగించాలి. ప్రభుత్వాలు బాధ్యతతో ముందడుగు వేయాలి..

ఆకాశాన్నంటుతున్న సన్న బియ్యం ధరలు..

మొదటిపేజీ తరువాయి...

బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం సరఫరాపై ఒత్తిడి పెరిగేఅవకాశం ఉంది. అయితేప్రస్తుత ధరల పెరుగుదలలో ఎల్‌నినో ప్రభావం ఎంతమేర ఉందో నిర్ధారించేందుకు వ్యవసాయ ఉత్పత్తి, నిల్వలు, మార్కెట్ సరఫరాపైసమగ్ర పరిశీలన అవసరం.

నిల్వలపై అనుమానాలు.. అధికారుల పర్యవేక్షణ ఏది? సన్న వడ్లను పెద్ద మొత్తంలో నిల్వ చేయడం వల్లే ధరలు పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినియోగదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే నిల్వలు ఉంచడం ఒక్కటే ధరల పెరుగుదలకు కారణమని నిర్ధారించలేం. సరఫరా తగ్గుదల, ధాన్యం కొనుగోలు ధరలు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ, తూనికలు?కొలతల శాఖ, సంబంధిత మార్కెట్ పర్యవేక్షణ అధికారులు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉంది. మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారుల వద్ద ఉన్న నిల్వలు, కొనుగోలు ధరలు, విక్రయ ధరలను పరిశీలించాలి. ఎక్కడైనా అక్రమ నిల్వలు లేదా కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆధారాలు లభిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. వంటింటి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావంబియ్యం ధరలు పెరగడం అంటే కేవలం ఒక నిత్యావసర వస్తువు ఖరీదవడం మాత్రమే కాదు. కుటుంబాల నెలవారీ ఖర్చులపై నేరుగా ప్రభావం పడటం. ముఖ్యంగా పెద్ద కుటుంబాల్లో బియ్యం వినియోగం అధికంగా ఉంటుంది. నెలకు ఒకటి లేదా రెండు బస్తాలు కొనుగోలు చేసే కుటుంబాలకు బస్తాపై రూ.300 అదనపు భారం పడితే, నెలవారీ బడ్జెట్ గణనీయంగా మారుతుంది. నాలుగు రోజుల్లోనే బస్తాపై రూ.300 పెరిగిందన్న సమాచారం నిజమైతే, ఇది ధరల అస్థిరతకు నిదర్శనం. అయితే బస్తా బరువు, బియ్యం రకం, ప్రాంతాన్ని బట్టి ధరలు మారుతాయి. అందువల్ల వినియోగదారులు కొనుగోలు చేసే ముందు కిలో ధరను లెక్కించి, నాణ్యతతో పాటు ధరను కూడా పోల్చుకోవడం అవసరం. ప్రభుత్వానికి ముందున్న సవాలుసన్న బియ్యం ధరల పెరుగుదల నేపథ్యంలో ప్రభుత్వం సరఫరాను పెంచడం, అందుబాటులో ఉన్న నిల్వలను సమర్థంగా వినియోగించడం, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సరసమైన ధరలకు బియ్యం అందించడం వంటి చర్యలపై దృష్టి పెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో ధరలను అదుపులో ఉంచేందుకు నిల్వల నుంచి బియ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేయాలని ప్రభుత్వం గతంలో అధికారులను ఆదేశించినట్లు వార్తలు వెలువడ్డాయి. అలాగే రైతు బజార్ల ద్వారా కొన్ని సన్న బియ్యం రకాలను తక్కువ ధరలకు విక్రయించే చర్యలు కూడా చేపట్టినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇలాంటి చర్యలను మరింత సమర్థంగా అమలు చేస్తూ, జిల్లాలవారీగా ధరల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. మార్కెట్‌లో బియ్యం కొరత ఉందా? గోదాముల్లో నిల్వలు ఎంత ఉన్నాయి? మిల్లుల నుంచి సరఫరా సక్రమంగా జరుగుతోందా? అనే అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలి. ముగింపు: అన్నం సామాన్యుడికి భారంగా మారకూడదు! ప్రతి కుటుంబానికి బియ్యం అత్యవసర ఆహారం.

దాని ధరలు అందుబాటులో లేకపోతే ఇతర ఖర్చులను తగ్గించుకున్నా కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తప్పదు. ఒకవైపు రైతుకు గిట్టుబాటు ధర లభించాలి.. మరోవైపు వినియోగదారుడికి సరసమైన ధరకు బియ్యం అందాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం ప్రభుత్వానికి కీలకం. సన్న బియ్యం ధరల పెరుగుదలపై పారదర్శక విచారణ, నిల్వల తనిఖీలు, సరఫరా పెంపు, సరసమైన ధరలకు బియ్యం అందించే చర్యలు తక్షణ అవసరం. అన్నం ప్రతి ఇంటి హక్కు.. అది సామాన్యుడికి అందని భారంగా మారకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. గమనిక: ఈ కథనంలో వినియోగదారులు అందించిన రూ.9,200 క్వింటాలు ధర, రూ.2,300 బస్తా ధర, నాలుగు రోజుల్లో రూ.300 పెరుగుదల వంటి వివరాలను స్వతంత్రంగా నిర్ధారించలేదు. ప్రచురణకు ముందు స్థానిక హోల్‌సేల్, రిటైల్ మార్కెట్ ధరలు, బస్తా బరువు, సంబంధిత అధికారుల వివరాలను ధ్రువీకరించండి.

హెచ్‌ఐవీ నియంత్రణలో 95-95-95 లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

మొదటి రెండు లక్ష్యాలను 100 శాతానికి చేర్చేలా చర్యలు చేపట్టాలి
మొబైల్ ఐసీటీసీ వాహనాల ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): జిల్లాలో హెచ్‌ఐవీ నియంత్రణకు నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెచ్‌ఐవీ బాధితులను ముందస్తుగా గుర్తించడం, వారికి సకాలంలో వైద్య సేవలు అందించడం, చికిత్సకు దూరమైన వారిని తిరిగి చికిత్స పరిధిలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం అమలు, హెచ్‌ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ప్రస్తుతం మొదటి 95 లక్ష్యం 93 శాతం, రెండో 95 లక్ష్యం 90 శాతం, మూడో 95 లక్ష్యం 95 శాతంగా ఉందని తెలిపారు. మొదటి రెండు లక్ష్యాలను 100 శాతానికి చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఐసీటీసీ వాహనాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, హెచ్‌ఐవీ పరీక్షల పరిధిని విస్తరించాలని సూచించారు. హెచ్‌ఐవీ ప్రమాదం ఎక్కువగా ఉన్న వర్గాలను గుర్తించి విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి కౌన్సెలింగ్, వైద్య సేవలు అందించాలని తెలిపారు. మొబైల్ పరీక్షా వాహనాల ద్వారా కీలక ప్రాంతాల్లో పరీక్షల సంఖ్యను పెంచి, హెచ్‌ఐవీని ముందస్తుగా గుర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. చికిత్సకు దూరమైన లాస్ట్ టు ఫాలోఅప్ కేసులను గుర్తించి, వారిని తిరిగి క్రమం తప్పకుండా చికిత్స పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అటువంటి వారిని ప్రతి నెలా ఫోన్ ద్వారా సంప్రదించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. కేర్ సపోర్ట్ సెంటర్ల ద్వారా హెచ్‌ఐవీ బాధితుల చిరునామాలను ధృవీకరించడం, చికిత్సకు దూరమైన వారిని గుర్తించడం, వారిని తిరిగి చికిత్స పరిధిలోకి తీసుకురావడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. హెచ్‌ఐవీతో జీవిస్తున్న వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా సీడీ4 వైరల్ లోడ్ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏఆర్‌టీ మందులను నిరంతరాయంగా వినియోగించేలా కౌన్సెలింగ్అందించడంతో పాటు, చికిత్స కొనసాగిస్తున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కొత్తగా హెచ్‌ఐవీ పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులను వీలైనంత త్వరగా ఏఆర్‌టీ చికిత్సకు అనుసంధానం చేయాలని సూచించారు. పరీక్షల నుంచి చికిత్స వరకు ప్రతి దశలోనూ సంబంధిత వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. హెచ్‌ఐవీనియంత్రణలో భాగంగా సంబంధిత కుటుంబ సభ్యులు, జీవిత భాగస్వాములు, పిల్లలు, తల్లిదండ్రులు, ఇతర ప్రాథమికకాంటాక్టులను గుర్తించి అవసరమైన పరీక్షలు, కౌన్సెలింగ్, వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్‌ఐవీపై అవగాహనపెంపొందించడంతో పాటు, అవసరమైన వారికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గణాంకాల ఆధారం గా పురోగతిని సమీక్షించాలి: జిల్లాలో గుర్తిస్తున్న హెచ్‌ఐవీ కేసుల వివరాలను గత ఏడాది గణాంకాలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చి విశ్లేషణాత్మక నివేదికలు సమర్పించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన అంశాలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి డా. భాస్కర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, సహాయెగి మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి ? డాక్టర్ శంకర్ శర్మ

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబర్ 24 (శ్రీ చక్ర):విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా పాల్గొంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. శనివారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన రగ్బీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలు అంటే క్రీడలు, క్రీడలు అంటే కర్నూలు అనే గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం కలుగుతుందని పేర్కొన్నారు. అందుకే కర్నూలులో విద్యార్థులు క్రీడల్లో రాణించేలా తనవంతుగా ప్రోత్సాహం అందిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఊబకాయం, సెల్‌ఫోన్ అధిక వినియోగం మానవాళి ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడలు ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రతినిధులు రామాంజ నేయులు, మహబూబ్ సుభాన్, ఎండీ బాష, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తత, నిబంధనల అమలు, రికార్డుల నిర్వహణ అత్యంత కీలకం

పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించి, ప్రతి అంశాన్ని నమోదు చేయాలి
మైక్రో అబ్జర్వర్లకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి దిశానిర్దేశం

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): పట్టణ స్థానిక సంస్థల (యూఎల్బీ) ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు పక్కాగా అమలవుతున్నాయా లేదా అనే అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్నికల విధులు, బాధ్యతలు, అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ...పోలింగ్ ప్రారంభానికి ముందు బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని పోలింగ్ ఏజెంట్లకు చూపించడం, నిబంధనల ప్రకారం పేపర్ సీల్ వేయడం, అవసరమైన సంతకాలు తీసుకోవడం, ఓటింగ్ రహస్యాన్ని కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించడం వంటి అంశాలను గమనించాలని కలెక్టర్ సూచించారు. ప్రిసైడింగ్ అధికారి తన విధులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్నది పరిశీలించడమే మైక్రో అబ్జర్వర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి విధుల నిర్వహణను గమనిస్తూ, అవసరమైన సందర్భాల్లో నిబంధనల ప్రకారం తగిన సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన అంశాలను పూర్తిగా చదివి, అందులోని మార్గదర్శకాలను స్పష్టంగా అర్థం చేసుకున్న తర్వాతే విధులకు హాజరు కావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటిజన్లు, గర్భిణులు, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తున్నారా లేదా గమనించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్లకు చెరగని సిరా గుర్తు వేయడం, ఓటర్ల రిజిస్టర్లలో అవసరమైన సంతకాలు తీసుకోవడం, బ్యాలెట్ పేపర్ల పంపిణీ, ఓటింగ్ ప్రక్రియ నిర్దేశిత విధానంలో జరుగుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఓటరు స్లిప్ లేదనే కారణంతో మాత్రమే ఓటు హక్కును నిరాకరించకూడదని, ఎన్నికల సంఘం నిర్దేశించిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాల్లో ఒకదానిని సమర్పించినప్పుడు నిబంధనల ప్రకారం ఓటు వేసేందుకు అనుమతించాలని పేర్కొన్నారు. అంధులు, ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఓటు వేసే వారికి సంబంధించిన విధానాలను కూడా ఎన్నికల సామగ్రిలోని మార్గదర్శకాల ప్రకారం పాటించేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మీడియా ప్రతినిధుల ప్రవేశం కూడా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, ఈ విషయంలో ప్రిసైడింగ్ అధికారి నిర్దేశిత విధానాన్ని అనుసరిస్తున్నారా లేదా గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిసే సమయానికి ముందే క్యూలో ఉన్న ఓటర్లందరికీ నిబంధనల ప్రకారం టోకెన్లు జారీ చేసి, వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించే విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కొత్తగా ఓటర్లను క్యూలోకి అనుమతించే విషయంలో ఎన్నికల నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ పేపర్ల లెక్కలు, పేపర్ సీల్ ఖాతా, ప్రిసైడింగ్ అధికారి డైరీ తదితర రికార్డులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించారా లేదా అన్నది మైక్రో అబ్జర్వర్లు ప్రత్యేకంగా పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో జరిగిన ముఖ్యమైన సంఘటనలను ప్రిసైడింగ్ అధికారి డైరీలో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా గమనించాలన్నారు. బ్యాలెట్ పేపర్లతో పాటు స్ట్రాంగ్ రూమ్‌కు చేరే ఎన్నికల రికార్డుల్లో ప్రిసైడింగ్ అధికారి డైరీ, పేపర్ సీల్ ఖాతా వంటి పత్రాలు అత్యంత కీలకమని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా ఫిర్యాదులు, సందేహాలు లేదా న్యాయపరమైన అంశాలు తలెత్తినప్పుడు ఈ రికార్డులే ఆధారాలుగా ఉపయోగపడతాయని, అందువల్ల వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పేపర్ల సీలింగ్, లెక్కల నమోదు, ఇతర పోలింగ్ సామగ్రి అప్పగింత వంటి ప్రక్రియలన్నీ నిబంధనల ప్రకారం పూర్తయ్యాయా లేదా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా నివేదిక రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చిన్నచిన్న సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో సంయమనంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పరిష్కరించేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎవరితోనూ వాదనలకు దిగకుండా, సానుకూలంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. పరిష్కరించలేని సమస్యలు ఎదురైతే సంబంధిత గందరగోళం సృష్టించకూడదన్నారు. ×విధులపై స్పష్టత ఉండాలిమైక్రో అబ్జర్వర్లకు అందించిన శిక్షణ సమాచారం లో విధులు, బాధ్యతలు, ఎన్నికల సమయంలో గమనించాల్సిన అంశాలు ఉన్నాయని, వాటిపై పూర్తిగా అధ్యయనం చేసి స్పష్టత తెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకా లను అనుసరించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని కూడా పరిశీలించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు తమకు అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా, అప్రమత్తతతో నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహా రెడ్డి, సి.పి. వో భారతి, ఎల్.డి.ఎం పి. మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు 7వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

కర్నూలు, అక్టోబర్ 24(శ్రీచక్ర): నగరంలోని చిత్తారి వీధి 7వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సుశీల, కార్పొరేటర్ అభ్యర్థి మదుగుండు వరలక్ష్మి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి నాయకులు వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ, కార్పొరేటర్ అభ్యర్థి మదుగుండు వరలక్ష్మిని ప్రజలకు పరిచయం చేశారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు. వార్డులో ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

29వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ స్వామిరెడ్డి

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): 29వ వార్డును ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ స్వామిరెడ్డి అన్నారు. 29వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జక్కుల రామణమ్మకు ప్రజలు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరో రోజు వార్డులోని పలు సందుల్లో పర్యటించిన స్వామిరెడ్డి, జక్కుల రామణమ్మతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని స్వామిరెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, పార్టీ విధానాలను వివరించాలని ఆయన సూచించారు. 29వ వార్డులో సైకిల్ గుర్తుపై ఓటు వేసి జక్కుల రామణమ్మకు మద్దతు తెలపాలని స్వామిరెడ్డి ప్రజలను కోరారు.

నామినేషన్లు ప్రక్రియను పరిశీలించిన.. జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్

మంత్రాలయం అక్టోబర్ 24, (శ్రీచక్ర) : స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రమైన మంత్రాలయం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిటిసి స్థానాలకు జరుగనున్న నామినేషన్లు ప్రక్రియ (స్క్రూటీనీ) కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ శనివారం పరిశీలించారు. ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా , పార్టీలకతీతంగా నిర్వహించాలని ఆర్ఓ బాలవర్ధిరాజుకుసూచించారు.ఎంపిటిసి స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని ఆరా తీశారు.ఈకార్యక్రమంలోఎంపిడివో నూర్జహాన్ , తహశీల్దార్ రమాదేవి,డిప్యూటీఎంపిడివోఉపేంద్రరెడ్డి , డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర,తదితరులు.ఉన్నారు

డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

. రామచంద్రపురం, అక్టోబర్ 24(శ్రీచక్ర) రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు న్యాయ అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ డాక్టర్ కే .చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈసంర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు , బాల్య వివాహాలు, డ్రగ్స్ గురించిన అవగాహన సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. వెంకటేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థిలకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టాలు వాటి పరిధిని తెలుసుకోవాల్సిన బాధ్యత, ఈ విషయాలు తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించుకోవడం మన అందరి బాధ్యత అని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి వ్యక్తిగత శారీరక వ్యాయామం, మానసిక ఆరోగ్యం, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలియజేశారు. ఈ కార్యక్రమం పొలిటికల్ సైన్స్ విభాగం కె రవి బాబు ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్ వారిచే నిర్వహించారు. ఎన్ కళ్యాణి , పలువురు న్యాయవాదులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ , డాక్టర్ ఎన్వి రమణ , షహజాదీ బేగం,ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఈ నెల 27న ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

- కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితాలో పేరుండి, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి అవకాశం
- దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాలలో కేంద్రం ఏర్పాటు
- ఓటరు వివరాలు, ఎన్నికల విధుల ఉత్తర్వులు తప్పనిసరి
- వెల్లడించిన అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓటరు జాబితాలో పేరుండి, ఎన్నికల విధుల కారణంగా తమ ఓటు హక్కును వినియోగించుకోలేని అర్హులైన ఉద్యోగులు, పోలీసు సిబ్బంది కోసం ఈ నెల 27వ తేదీన ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పాత కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య మెమోరియల్ పాఠశాలలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వివరించారు. ఫెసిలిటేషన్ సెంటర్‌కు వచ్చే సిబ్బంది కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నట్లు నిర్ధారించే వివరాలతో పాటు, ఎన్నికల విధులు కేటాయించినట్లు సంబంధిత అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. కేంద్రంలో గెజిటెడ్ అధికారుల ద్వారా అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం అర్హులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.×నవంబర్ 1న పోలింగ్.. 3న ఓట్ల లెక్కింపురాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నవంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు చల్లా ఓబులేసు తెలిపారు.వార్డుల పునర్విభజన అనంతరం నగరపాలక సంస్థ పరిధిలో 68 వార్డులు ఉన్నాయని, మొత్తం 4,79,861 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 487 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. నవంబర్ 3వ తేదీన అథెనా స్కూల్‌లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 25వ తేదీన ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది తమ బాధ్యతలను తప్పనిసరిగా నిర్వర్తించాలని, అనుమతి లేకుండా విధుల నుంచి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితాలో పేరుండి, ఎన్నికల విధుల కారణంగా సాధారణంగా ఓటు వేయలేని అర్హులైన సిబ్బంది ఈ నెల 27న ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ సెంటర్‌ను వినియోగించుకుని, నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలి:న్యాయమూర్తి లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, అక్టోబర్ 24(శ్రీ చక్ర):సమాజంలో ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ (టౌన్ మోడల్)లో రహదారి భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్టు ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రతి సంవత్సరం రహదారి ప్రమాదంలో అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారని రహదారి నియమాలను పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. అనంతరం కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వాహన యజమానులకు లేదా అతని తల్లిదండ్రులకు రూ. 25, 000/- జరిమానాలతో పాటు 3 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భరత్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము రహవీర్ స్కీం ప్రవేశపెట్టిందని ఈ పథకంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ప్రమాదం జరిగిన వెంటనే సహాయం చేసి దగ్గరలోని హాస్పిటల్ కు తీసుకొని వెళ్లి తగిన వైద్య సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారికీ గాయపడిన వారిని కాపాడి నందుకు ప్రోత్సాహంగా రూ.25, 000 అందిస్తారని తెలిపారు. ప్రజలు ఎవరైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదం జరిగిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలిస్తే చట్టపరమైన ఇబ్బందులు ఏవి ఉండవని తెలిపారు. సహాయం చేసిన వారికి ఈ రహవీర్ పథకం ద్వారా నగదు బహుమతిని జిల్లా కలెక్టర్లు అందజేస్తారని తెలిపారు. రెండవ పట్టణ పోలీస్ సిఐ మధు మాట్లాడుతూ తాగి వాహనం నడిపితే రూ.10000/- జరిమానాలతో పాటు గరిష్టంగా ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేష్ బాబు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశలోని ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు రహదారి నమూనా మోడల్ ద్వారా విద్యార్థులకు రహదారి వ్యవస్థ, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్లు, జిబ్రా క్రాసింగ్ గురించి సవివరంగా వివరించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ శాశ్వత లోక్ అదాలత్ లో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం రహదారి భద్రత నియమాలపై విడుదల చేసిన పోస్టర్లను జడ్జి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేష్ బాబు, రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భరత్ సింగ్, డిప్యూటీ డీఈవో శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమికి ఓటు.. అభివృద్ధికి మద్దతు ఇవ్వండి: మంత్రి టీజీ భరత్

కర్నూలు, అక్టోబర్ 24: కర్నూలు నగర అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ భారీ సైకిల్ యాత్ర నిర్వహించారు. నగరంలోని 57, 59, 60, 55, 56వ వార్డుల్లో సైకిల్‌పై పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషతో పాటు 57వ వార్డు అభ్యర్థి జ్యోతి, 59వ వార్డు అభ్యర్థి వరలక్ష్మి, 60వ వార్డు అభ్యర్థి శ్రీలక్ష్మి, 55వ వార్డు అభ్యర్థి కొరకంచి రవి, 56వ వార్డు అభ్యర్థి సుంకన్నలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నగర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు అవసరమన్నారు. తమ రెండున్నరేళ్ల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నామని, ఈ పెట్టుబడులు కార్యరూపం దాలిస్తే వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడులతో కర్నూలు జిల్లా రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపీ బస్తీపాటి నాగరాజు మాట్లాడుతూ.. అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. మంత్రి టీజీ భరత్ నాయకత్వంలో కర్నూలు నగరం అభివృద్ధి చెందుతోందన్నారు. మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష మాట్లాడుతూ.. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందిరాగాంధీ నగర్ ఆర్చ్ వద్ద ప్రారంభమైన సైకిల్ యాత్ర సీతారాం నగర్ ఆటో స్టాండ్, ఆయుష్మాన్ ఆసుపత్రి, భగత్ సింగ్ నగర్, ఉమాదేవి ఆసుపత్రి మీదుగా నరసింహారెడ్డి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది. యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు పూలమాలలతో మంత్రికి స్వాగతం పలికారు. అశోక్ నగర్ పంపు హౌస్ వద్ద గూడెం కొట్టాల ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా యాత్రకు మద్దతు తెలిపారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాయకులు ఈ సందర్భంగా ప్రజలను కోరారు

పరిశీలన ప్రక్రియలో 7 నామినేషన్ల తిరస్కరణ..

మంత్రాలయం , అక్టోబర్ 24,(శ్రీచక్ర) : స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఎంపిటిసి స్థానాలకు దాఖలైన నామినేషన్లు పరిశీలన ప్రక్రియ ఆర్ఓ బాలవర్ధిరాజు శనివారం చేపట్టారు. ఉదయం ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు వారి ప్రతిపాదకులు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకున్నారు. మండలంలోని మొత్తం 18 ఎంపిటిసి స్థానాలకు వివిధ పార్టీలు స్వతంత్ర అభ్యర్థుల ద్వారా 89 మంది నామినేషన్లు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో చేపట్టిన నామినేషన్లను పరిశీలించి వివరాలు సరిగా లేని 7 నామినేషన్లను తిరస్కరణకు గురి కాగా 82 ఎన్నికల బరిలో ఉండేందుకు అర్హత కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. టిడిపి నుండి 43, వైసిపి నుండి 35, బిజెపి నుంచి ఒకరు, సిపిఐ నుంచి ఒకరు, జనసేన పార్టీ నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు మొత్తం 82 మంది ఉన్నారని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఈ నెల 27 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ కొరకు గడువు ఉందని తెలిపారు. 27 వ తేదీన ఉపసంహరణ గడువు తీరిన తర్వాత నవంబర్ 3 వ తేదీన జరిగే ఎన్నికలకు అభ్యర్థులు ఎవరు బరిలో ఉంటారో వేచి చూడాల్సిందే. ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ శ్రీనివాస అధ్వర్యంలో మంత్రాలయంసిఐ గిరిబాబు ,సీసీఎస్ సిఐ రామాంజులు ఎన్ఐ లు మల్లికార్జున , విజయ కుమార్ , రాముడు , పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా జైలు భద్రతను పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

జైలు భద్రతను మరింత పటిష్టం చేయాలి

ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చి సత్ప్రవర్తన దిశగా ప్రోత్సహించాలి

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): జిల్లా జైలు భద్రతను సమీక్షించడంతోపాటు, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో శనివారం కర్నూలు సమీపంలోని పంచలింగాల వద్ద ఉన్న జిల్లా జైలును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సెక్యూరిటీ రివ్యూ కమిటీ సమావేశంలో భాగంగా జైలు పరిసరాలు, ఖైదీల బ్యారక్‌లు, సందర్శకుల గది, సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ తనిఖీ చేశారు. జైలులో భద్రతా ఏర్పాట్లు, ఖైదీల పరిరక్షణ, ఖైదీలను కోర్టులకు తరలించే సమయంలో అనుసరిస్తున్న ఎస్కార్ట్ విధానం తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఖైదీలు జైలు జీవితాన్ని ఒక గుణపాఠంగా తీసుకోవాలని, గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకుని తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. ఖైదీలలో సత్ప్రవర్తన, పరివర్తన పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు తెలిపారు. జైలు భద్రత విషయంలో అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఖైదీల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. భద్రతాపరమైన లోపాలకు తావులేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఖైదీలను కోర్టులకు తరలించే సమయంలో ఎస్కార్ట్ సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జైలు భద్రతను కాపాడటంతోపాటు ఖైదీలలో సానుకూల మార్పు తీసుకొచ్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జైలు పరిసరాలు, నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు విజిటింగ్ బుక్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సబ్ జైళ్ల అధికారి జి. రామకృష్ణ యాదవ్, జైలర్ జి. ఎరికి నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, ఆర్ఐ

ఎస్. జావీద్, డిప్యూటీ జైలర్లు సి. అయ్యావార్ రెడ్డి, డి. నాగరాజు, ఇతర జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్. స్మితకు జన్మదిన శుభాకాంక్షలు

కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ప్రేమాభిమానాల మధ్య జన్మదిన వేడుకలు

కర్నూలు, అక్టోబర్ 24 (శ్రీచక్ర): ఆర్. స్మిత జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్మిత ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) కర్నూలు జిల్లా అధ్యక్షుడు టి. రామకృష్ణ, ఆమె తల్లి సువర్ణ, ఎం. రామదాస్ క్రిష్ట తమ కుమార్తె స్మితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె జీవితంలో మరెన్నో విజయాలు సాధిస్తూ సంతోషంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్మితకు ఆమె సోదరీమణులు దివ్య, గౌతమి, రేణుక, సునీత, అనురాధ, అనిత, శివమణి, సమీరా, నవీన, సోదరులు రజినీకాంత్, మహేష్, విజ్జి, సల్మాన్, గోపాల్, లక్ష్మీపతి, స్టీఫెన్, షాలేం,అహరోన్, ప్రశాంత్, నోవా శేఖర్, మోహన్, కిరణ్, భారతి, చెల్లెలు యెష్ణ, పెద్దమ్మలు జయమ్మ, సుగుణమ్మ, పిన్ని శ్యామలమ్మతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి పోగు భాస్కర్, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులుజన్మదినశుభాకాంక్షలుతెలిపారు.కుటుంబసభ్యుల ప్రేమాభిమానాలు, బంధుమిత్రుల శుభాకాంక్షలు, ఆత్మీయుల ఆశీస్సుల మధ్య స్మిత జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరిగాయి. ఆమె భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, ప్రతి అడుగులో విజయం వరించాలని, జీవితాంతం సుఖసంతోషాలతోగడపాలనికుటుంబసభ్యులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వాసు



కర్నూలు లీగల్, అక్టోబర్ 24(శ్రీ చక్ర): నవంబర్ 21న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వాసు న్యాయమూర్తులకు సుచించారు. శనివారం జిల్లా కోర్టులోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా న్యాయమూర్తులతో, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పి.వాసు మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ చెక్కు బౌన్స్ కేసులను త్వర గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులకు సూచించారు. ప్రతి రోజు ప్రీ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు. అలాగే బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ కూడా వారి సహకారం అందించి ఎక్కువ కేసులు పరిష్కరించాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల న్యాయమూర్తులు పాల్గొన్నారు.

బత్తలవల్లం టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఓరందల నాగరాజు యాదవ్‌కు అవకాశం కల్పించాలి

సీనియర్ నాయకుడికి ప్రాధాన్యత ఇవ్వాలి

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

వరదయ్యపాలెం, అక్టోబర్,(శ్రీ చక్ర)బత్తలవల్లం పంచాయతీలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలంటే సీనియర్ నాయకుడు ఓరందల నాగరాజు యాదవ్‌కు ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని,టీడీపీ శ్రేణులు పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నాయి.పార్టీ కోసం ఎంతోకాలంగా పనిచేస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కలిగి, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే అనుభవజ్ఞుడైన నాయకుడు ఓరందల నాగరాజు యాదవ్‌కు అవకాశం కల్పిస్తే బత్తలవల్లం పంచాయతీలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.ప్రజలతో మమేకమవుతూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగగల నాయకుడిగా ఓరందల నాగరాజు యాదవ్‌కు అవకాశం కల్పించాలని స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు. సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా పార్టీ పట్ల కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని పేర్కొంటున్నారు.సీనియర్ నాయకుడికి అవకాశం.. టీడీపీ విజయానికి బాట!బత్తలవల్లం పంచాయతీలో స్థానిక పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఓరందల నాగరాజు యాదవ్‌కు ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేసి విజయానికి కృషి చేస్తాయని వా[illegible] ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కావు[illegible] టీడీపీ అధిష్ఠానం, స్థానిక పార్టీ నాయకు[illegible] సానుకూలంగా స్పందించి ఓరంద[illegible] నాగరాజు యాదవ్‌కు మద్దతు తెలిపి[illegible] ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశ[illegible] కల్పించాలని బత్తలవల్లం పంచాయతీ[illegible] టీడీపీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి

వంశపారంపర్యగా వచ్చిన తండ్రి ధైర్యంతో,ఒంటరి పోరాటంతోనే రాజకీయాల్లో అడుగులు వేస్తున్న గండవరం.సుష్మారెడ్డి..,

ప్రస్తుత రోజుల్లో మగవారే రాజకీయాల్లో వెనకడుగేస్తుంటే... మహిళగా ఉంటూ పార్టీ బలోపేతనానికి ముందంజలో గండవరం...

పదవులు ఆశించదూ.. కాంట్రాక్టు పనులు ఆశించదూ.., హోదాలు ఆశించదూ..,

కేవలం గ్రామ ప్రజలకు ఏదో ఒక మేలు చేయాలన్నదే ఆమె అంతర్గత లక్ష్యం....,

"ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ "మాటే తమ బాట అని చెప్తున్న సుష్మా రెడ్డి..,

టీడీపీ బలోపేతానికి మహిళా నాయకురాలి విశేష కృషి..,కార్యకర్తలకు అండగా..

ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచుతూ ముందుకు సాగుతూ....,

టీడీపీ మహిళా నాయకురాలుకు మంచి స్థానం దక్కుతుందో... లేదో...చూడాలి మరీ..,

కోట,అక్టోబర్ 24 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తన వంతు టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు,మహిళా టీడీపీ నాయకురాలు గండవరం.సుష్మా రెడ్డి చురుగ్గా పనిచేస్తున్నారు. కోట మండలం తిన్నెలపూడి గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు,దివంగతనేత గండవరం.రవీంద్ర రెడ్డి గతంలో రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులుగా ఉండడం అందరికీ తెలిసిందే.అప్పట్లో టీడీపీ పార్టీ అభివృద్ధికి అండగా ఉండి అందరి మన్ననలు పొందిన ఘనత ఉంది.గతంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి, అదేవిధంగా వాకాడు ఏ ఎమ్ సీ పదవి దక్కే అవకాశం వచ్చి చేజారింది.గండవరం రజణమ్మ ఎంపిటిసి, సర్పంచ్ పదవులు పొందారు. అంతేకాకుండా ఆ కుటుంబం నల్లపరెడ్డి కుటుంబంతో సన్నిహితులుగా ఉండేవారు.అయితే ఆయన మరణాంతరం గండవరం.రవీంద్రారెడ్డి తనయురాలు గండవరం.సుష్మా రెడ్డి తండ్రిని నమ్ముకున్న తిన్నెలపూడి గ్రామ ప్రజల కోసంగా ఆమె వెనకడుగు వేయకుండా 2016 సంవత్సరం లో రాజకీయ రంగంలోకి ప్రవేశించింది.ఆమె కు తోడు ఎవరున్నా...లేకున్నా... అప్పటినుండి ఇప్పటివరకు ఒంటరి పోరాటంతోనే రాజకీయ రంగంలో ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తుంది.అయితే గండవరం. సుష్మారెడ్డి గట్టిగా నమ్ముకునేది గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ అన్న ని మాత్రవే అని చెప్పకనే చెప్పవచ్చు.తిన్నెలపూడి గ్రామ ప్రజలు ఏదైనా అవసరం నిమిత్తం గండవరం.సుష్మా రెడ్డి గడప తొక్కితే చాలు వారి సమస్య పరిష్కారం అయినట్టే..అని స్థానిక ప్రజలు చెప్తున్నారు.ఎలాంటివారినీ కూడా దూరం చేసుకోలేని మంచి మనస్సున్న సుష్మారెడ్డి గా జీవిస్తుంది.అంతేకాకుండా టిడిపి పార్టీ బలోపేతనానికి సొంత నిధులు ఖర్చు పెట్టడంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదనేది అందరికీ తెలుసు.రానున్న రోజుల్లో ఇలాంటి మహిళా టిడిపి నాయకురాలకు మంచి స్థానం దక్కుతుందో లేదో చూడాలి మరీ... పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేస్తూ,గ్రామంలో పార్టీ పునాదులను మరింత పటిష్టం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.కార్యకర్తల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. కష్టకాలంలో కార్యకర్తలకు తోడుగా ఉండటం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు.మహిళా కార్యకర్తలను గ్రామస్థాయిలో చైతన్యవంతం చేసి,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలోనూ నాయకురాలు ముందుంటున్నారు.తాగునీరు, రహదారులు,పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు,సంక్షేమ పథకాలు వంటి ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు .ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అప్పుడప్పుడు నేరుగా సందర్శిస్తూ వారి నుంచి వినతులు స్వీకరిస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుంటూ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ తీసుకురావడానికి కృషి చేస్తున్నారు.పార్టీ కార్యక్రమాల విజయవంతానికి కృషితెలుగుదేశం పార్టీ నిర్వహించే సమావేశాలు ,సభ్యత్వ కార్యక్రమాలు ,ప్రజా కార్యక్రమాలు ,ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. యువతకు ప్రోత్సాహంయువత రాజకీయా ల్లోకి రావాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ప్రోత్సహిస్తున్నారు. కార్యకర్తలతో నిరంతరం

అందుబాటులో ఉంటూ వారి కుటుంబ సమస్యలు,స్థానిక సమస్యలను తెలుసుకోవడం ద్వారా వారితో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు .పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను ప్రోత్సహిస్తూ,మరింత ఉత్సాహంతో పనిచేసేలా ప్రేరణనిస్తున్నారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.భవిష్యత్తులో మరింత పటిష్టమైన పార్టీ కోసం..ప్రజలతో మమేకమవుతూ, కార్యకర్తలను కలుపుకుపోతూ, మహిళలు,యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ టీడీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు మహిళా నాయకురాలు చేస్తున్న కృషి ప్రత్యేకంగా నిలుస్తోంది.టీడీపీ పార్టీ అంటే ప్రాణంగా ఉండే ఇలాంటి టీడీపీ మహిళా నాయకురాలు కు టీడీపీ క్యాడర్ లో రానున్న రోజుల్లో ఎలాంటి గుర్తింపు దక్కుతుందో చూడాలి మరీ...,,,

కాజులూరులో 97 ఎంపీటీసీ నామినేషన్లు సక్రమం.

కాజులూరు, అక్టోబర్ 24(శ్రీచక్ర) స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ ఎన్నికల సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో నామినేషన్ల ఘట్టం ముగిసేసరికి మొత్తం 97 నామినేషన్లు దాఖలు అయ్యాయి. శనివారం ఆయా అభ్యర్థుల సమక్షంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నామినేషన్లు పరిశీలించారు.దీంతో దాఖలైన నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.బిజేపి పార్టీ నుండి 4,తెలుగుదేశం పార్టీ నుండి 22, జనసేన పార్టీ నుండి, 22, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 43, స్వతంత్ర అభ్యర్థులుగా 6 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని అంద్రంగి- 4, ఆర్యవటం -8, బంధనపూడి- 6 ,చేదువాడ- 4 ,దుగ్గుదుర్రు-4 గొల్లపాలెం -4, అయితపూడి- 4 జగన్నాథగిరి -8 ,కాజులూరు1- 6 ,కాజులూరు2- 4, కాజులూరు3 -4 కోలంక -4, మంజేరు-7, మతకుమిల్లి- 5, పల్లిపాలెం-3 ,శలపాక -5 ఉప్పుమిల్లు- 4 మొత్తం 97 నామినేషన్లు పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు 27.వతేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం ఉంటుందని ఈసందర్భంగా తెలిపారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి ఎన్నికల అధికారి (డి. ఎల్ .పి .ఒ) ఏ వి సుబ్బరాయన్

జీలుగుమిల్లి , అక్టోబర్ 24 (శ్రీ చక్ర)ఎన్నికల కోడ్ నిబంధనలను విధిగా పాటించాలని ఎన్నికల అధికారి (డి ఎల్ పి ఒ) ఏ వి సుబ్బరాయన్ సిబ్బందికి ఆదేశించారు. శనివారం జీలుగుమిల్లి మండలం లోని తాటియాకులగూడెం రాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది 24 గంటల పాటు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బంది కి ఆదేశించారు.అదే విధంగా ఓటర్లను ప్రభావితం చేసేందుకు వీలుగా చీరలు,బహుమతులు వంటివి వాహనాలలో తరలించే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు. ఈ తనిఖీ లలో రిటర్నింగ్ అధికారి సాయి బుచ్చారావు,సహాయ రిటర్నింగ్ అధికారి వెంకటలక్ష్మి,పంచాయతీ అభివృద్ధి అధికారి సున్నం కృష్ణ,జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి,చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు...

శ్రీచక్ర

ఆదివారం,25-10-2026

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రామచంద్రపురంలో 5 కె పరుగు పందెం.విజేతలకు లక్షా 32 వేలు క్యాష్ ప్రైజ్ మనీ

రామచంద్రపురం, అక్టోబర్ 24(శ్రీచక్ర) జన విజ్ఞానవేదిక కాకినాడ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14 వ తేదీ శుక్రవారం 5 కె పరుగు పందెం నిర్వహిస్తున్న ట్లుగా జన విజ్ఞాన వేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి పెదపాటి నరసింహారావు తెలిపారు.ఈమేరకు ఆయన శనివారం ఈ విషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మొత్తం లక్షా 32 వేల రూపాయలు ఈ పరుగు పందెంలో విజేతలకు అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల నవంబర్ 14న రామచంద్రపురంలో గల శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాలలో ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసిన దివంగత చల్లా పాండురంగారావు మేనల్లుడు సమకూర్చిన క్యాష్ ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొని విజేతలకు మొదటి బహుమతి 10 వేల రూపాయలు , రెండవ బహుమతి 8 వేల రూపాయలు, మూడవ బహుమతి 6 వేలు, రూపాయలు ,నాల్గవ బహుమతి 4 వేలు,ఐదవ బహుమతి 3 వేలు,ఆరవ బహుమతి 2 వేలు రూపాయలు చొప్పున నాలుగు విభాగాల్లో జరిగిన విజేతలకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పరుగు పందాల్లో పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ఉన్న క్రీడాకారులు ఎవరైననూ పాల్గొనవచ్చు అని తెలిపారు.పూర్తి వివరాలకు 9182133985 లేదా 9849324 264 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ నామినేషన్లు

నెల్లూరు, అక్టోబరు 24 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వడం లేదంటూ వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఎన్నికల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అధికార కూటమి అడ్డంకులు సృష్టిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని గగ్గోలు పెడుతున్న జగన్ నాటకాలను అధికారిక లెక్కలే బట్టబయలు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా దాఖలైన నామినేషన్ల సంఖ్యను పరిశీలిస్తే, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏ స్థాయిలో పోటీలో ఉన్నారో, కొన్నిచోట్ల కూటమి కంటే ఎక్కువ సంఖ్యలోనే నామినేషన్లు వేసి హోరాహోరీగా రేసులో నిలిచారో స్పష్టమవుతోంది.రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 9,829 ఎంపీటీసీ స్థానాలకు గానూ మొత్తం 32,095 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకంగా 12,419 నామినేషన్లు వేయగా, తెలుగుదేశం పార్టీ తరఫున 15,017 మంది నామినేషన్లు సమర్పించారు. జనసేన నుంచి 2,073, బీజేపీ నుంచి 562 నామినేషన్లు వచ్చాయి. ఇక జెడ్పీటీసీల విషయానికొస్తే.. 659 స్థానాలకు మొత్తం 2,805 నామినేషన్లు పడగా, వైఎస్సార్‌సీపీ నుంచి అత్యధికంగా 1,092 మంది పోటీలో నిలిచారు. అధికార టీడీపీ తరఫున 1,055 మంది మాత్రమే నామినేషన్లు వేయగా, జనసేన నుంచి 178, బీజేపీ నుంచి 111 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రధాన స్థానాల్లో టీడీపీ కంటే వైఎస్సార్‌సీపీ నేతలే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేయడం వారి ఫేక్ ప్రచారాన్ని బట్టబయలు చేసింది.తమ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అక్రమాలను, దౌర్జన్యాలను గుర్తుచేసుకుంటూ ఇప్పుడు అధికార కూటమిపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2020లో జరిగిన పట్టణ, గ్రామీణ స్థానిక పోరులో వైఎస్సార్‌సీపీ బలవంతపు ఏకగ్రీవాలతో రికార్డు సృష్టించింది. నాడు పట్టణ ప్రాంతాల్లో 20.72 శాతం స్థానాలను ఏకగ్రీవం చేసుకోగా, గ్రామీణ ప్రాంతాల్లో 24 శాతం ఎంపీటీసీలు, 19 శాతం జెడ్పీటీసీలను ప్రతిపక్షాలను బెదిరించి, భయాందోళనలకు గురిచేసి బలవంతంగా చేజిక్కించుకున్నారు. నాడు జరిగిన విధ్వంసాలు, దాడులతో గొడవలు సృష్టించి సాధించిన ఏకగ్రీవాలనే తమ గొప్ప విజయాలుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం చేసుకుంది.కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మాత్రం ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయి. ప్రతిపక్ష అభ్యర్థులకు పూర్తి స్వేచ్ఛ ఉండటం వల్లే భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు కావడం సాధ్యమైంది. వైఎస్సార్‌సీపీ నేతలు ఉద్దేశపూర్వకంగానే కెమెరాల ముందు నాటకాలు ఆడుతూ, ఫేక్ వీడియోలతో నేషనల్ మీడియాను, ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారనేది ఈ అధికారిక గణాంకాలతో స్పష్టంగా నిరూపణైంది. ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ వర్గం ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్ముకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నందవరం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ

నందవరంమండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలో ఎంపీటీసీ 17 స్థానాలుకు గాను మొత్తం 95 నామినేషన్లు తెలుగుదేశం పార్టీ వైయస్సార్ పార్టీ ,జనసేన పార్టీ , బిజెపి, స్వతంత్ర అభ్యర్థి , కాంగ్రెస్ పార్టీ ,సిపిఐ సిపిఎం దాఖలైనట్లు సమాచారం.నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రక్రియ ముగిసింది.ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో తదుపరి ఎన్నికల కార్యక్రమాలపై అభ్యర్థులు,రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

స్థానిక సంస్థల ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

రామచంద్రపురం, అక్టోబర్ 24(శ్రీచక్ర)స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికలు?2026 నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అధికారులు తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముమ్మిడివరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రామచంద్రపురంలోని ఇందిరాగాంధీ బాలికల ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలిఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర భద్రతను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉండేలా చూడాలని, భద్రతా ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలికౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ ఆర్.ఆర్. రాజు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారి బి. రాము, ఎన్నికల విభాగం సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం.. అభివృద్ధి చేసి చూపించాం

రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచార జోరు ప్రజల నమ్మకమే మా బాధ్యత.. పట్టణ ప్రగతే మా లక్ష్యంచైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు కోరిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, అక్టోబర్ 24(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణ అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో శనివారం పట్టణంలోని 31, 29, 30 తదితర వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు ఆయా వార్డుల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ప్రజలకు ఏది చెబితే అదే చేసి చూపించామని, ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చూపించడమే మా ప్రభుత్వ నిబద్ధత. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం.. అభివృద్ధి చేసి చూపించాం.. భవిష్యత్తులో అంతకంటే మెరుగైన అభివృద్ధిని అందిస్తాం అని మంత్రి పేర్కొన్నారు.రామచంద్రపురం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని కోరారు. పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.అనుభవానికి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధికి బాటలు వేయండిమున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు ప్రజా సమస్యలపై విస్తృత అవగాహన కలిగిన వ్యక్తి అని, సమాజం పట్ల బాధ్యతతో పనిచేసే నాయకుడని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. పట్టణ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం స్థానిక సంస్థల్లో ఉండటం ఎంతో ముఖ్యమన్నారు.రామచంద్రపురం పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు కూటమి తరఫున బరిలో ఉన్న అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి వివరించిన మంత్రి.. ప్రజలతో ముఖాముఖిఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సుభాష్ ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. పట్టణ అభివృద్ధి కోసం భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రజలకు తన ఆలోచనలను తెలియజేశారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను వింటూ ప్రచారాన్ని కొనసాగించారు. పట్టణానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావును, వార్డుల కూటమి అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పట్టణ ప్రగతికి ప్రజల భాగస్వామ్యం కీలకంరామచంద్రపురం పట్టణాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కూటమి నాయకులు సమష్టిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసుకుంటూ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, పట్టణ అభివృద్ధిని నిరంతరం కొనసాగించడం తమ ప్రధాన బాధ్యతలని మంత్రి సుభాష్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, 31వ వార్డు అభ్యర్థి గుబ్బల వెంకటరమణ,29 వార్డ్ కూటమి అభ్యర్థి అంగర జయలక్ష్మి, 30 వ వార్డు అభ్యర్థి చింతాకుల చంద్రకాంతం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, నియోజకవర్గ బీసీ నాయకులు దంగేటి గౌరీశంకర్, కట్టా నాగేశ్వరరావు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, రాజశేఖర్, వాసంశెట్టి చంద్రశేఖర్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లోకల్ బాడీ ఎన్నికల్లో పతాక స్థాయికి ఘర్షణలు



కర్నూలు అక్టోబరు 24 ,ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల దశలోనే అభ్యర్థులను అడ్డుకోవడం, పత్రాలను బలవంతంగా లాక్కొని చించేయడం, పరస్పరం దాడులకు దిగడం వంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటుండటంతో అసలు తప్పు ఎవరిదన్నది తేల్చడం కష్టంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు కూడా ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగినట్లు చూపిస్తున్నాయి.ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడం అధికారుల బాధ్యత. అలాంటి ప్రక్రియలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను టీడీపీ వర్గీయులు లాక్కొని చించేశారన్న వీడియోలు ప్రచారంలోకి వచ్చాయి. మరోవైపు వైసీపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థులపైనా దాడులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనల్లో ఎవరు బాధితులు, ఎవరు బాధ్యులు అనే అంశాన్ని రాజకీయ వాదనల ఆధారంగా కాకుండా పూర్తి ఆధారాలతో నిర్ధారించాల్సిన అవసరం ఉంది.వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త రామకృష్ణారెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 76 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఆ పార్టీ ఆరోపించింది. వీటిలో వైఎస్సార్ కడప జిల్లాలో 22, పల్నాడులో 18, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కలిపి 11 ఘటనలు ఉన్నట్లు పేర్కొంది. అయితే ఈ ఆరోపణలను టీడీపీ ఖండిస్తోంది. ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ అనవసర వివాదాలు సృష్టిస్తోందని, ఎన్నికలను వాయిదా వేయించేందుకు ప్రయత్నిస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.పెనుకొండ, కడప , చిత్తూరు , శ్రీకాళహస్తి , పులివెందుల వంటి ప్రాంతాల్లో నామినేషన్ల విషయంలో వివాదాలు చోటుచేసుకున్నట్లు ప్రచారంలో ఉన్న వీడియోలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. మరోవైపు పుంగనూరు పరిధిలోని సదుం, రాయచోటి, మాచర్ల ప్రాంతాల్లో టీడీపీ నేతలు, అభ్యర్థులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. చిత్తూరులో వాకర్ సాయంతో నామినేషన్ వేసేందుకు వెళుతున్న టీడీపీ మహిళా అభ్యర్థి అరుణకు ఎదురైన పరిస్థితికి సంబంధించిన వీడియో కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కర్నూలు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో వైసీపీ శ్రేణులు టీడీపీ అభ్యర్థులను అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో పల్నాడు, మార్కాపురం, తిరుపతి ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థులకు నామినేషన్ల విషయంలో ఆటంకాలు ఎదురైనట్లు ప్రచారం జరిగింది. కొన్ని ఘటనల్లో వాహనాలు ధ్వంసం కాగా, పోలీసు సిబ్బంది కూడా గాయపడినట్లు సమాచారం. జనసేన కార్యకర్తలపైనా కొన్ని చోట్ల వైసీపీ అభ్యర్థులను అడ్డుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి.ఈ పరిణామాలతో పోలీసుల వ్యవహారశైలిపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహరించడం లేదని ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపించుకుంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నై కొత్తపల్లిలో నామినేషన్ కేంద్రం వద్ద అభ్యర్థులను అనుమతించే విషయంలో వివాదం తలెత్తినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. పోలీసు లు లాఠీచార్జి చేయడంతో కొందరికి గాయాలైనట్లు కూడా పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరాలు, అధికారిక నిర్ధారణ అవసరం. మొత్తంగా చూస్తే, స్థానిక ఎన్నికలు రాజకీయ ఆధిపత్య పోరుకు వేదికగా మారుతున్నాయి. ఏ పార్టీకి బలం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ నేతలు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఏ పార్టీకి చెందిన వారైనా నామినేషన్లను అడ్డుకోవడం, దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమే. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడమే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే మార్గం.

అల్పాహారంగా మొలకెత్తిన గింజలను తింటున్నారా?

మొలకెత్తిన గింజలు పోషక విలువలతో నిండిన ఆహారం. వీటిని ఆరోగ్యానికి ఒక అద్భుతమైన ఆహారంగా తీసుకుంటాం. ఇవి విటమిన్ అ, ఐ, ః, మినరల్స్, ప్రొటీన్లు, ఫైబర్‌లకు గొప్ప మూలం. ప్రాసెస్ సమయంలో గింజలలోని పోషకాలు పెరిగి, తేలికగా జీర్ణమయ్యే విధంగా మారతాయి. అల్పాహారంగా మొలకెత్తిన గింజలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. మొలకెత్తిన గింజలతో ప్రయోజనాలు: మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, ఇనుము వంటివి ఎక్కువగా ఉంటాయి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. మొలకెత్తిన గింజల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో అతిగా తినడం నిరుత్సాహపడుతుంది. మొలకెత్తిన గింజల్లో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచే మరియు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకెత్తిన గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ముడతలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" దుష్ప్రభావాలు: కొంతమందికి మొలకెత్తిన గింజలకు అలర్జీ ఉండవచ్చు. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలు తినడం వల్ల చర్మం దురద, ఉబ్బరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు. అతిగా మొలకెత్తిన గింజలు తినడం వల్ల కొంతమందికి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇతర పోషకాలు లభించకపోవచ్చు. మొలకెత్తిన గింజలను శుభ్రంగా కడగకపోతే బ్యాక్టీరియా సంక్రమణ వచ్చే అవకాశం ఉంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు. మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. అందుకే, మితంగా తీసుకోవడం మంచిది. మొలకెత్తిన గింజలను తినే ముందు శుభ్రంగా కడగాలి. ప్రారంభంలో తక్కువ మొత్తంలో మొలకెత్తిన గింజలు తీసుకొని క్రమంగా పెంచుకోవాలి. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను మాత్రమే తినకుండా, వివిధ రకాల మొలకెత్తిన గింజలను తీసుకోవడం మంచిది. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలను తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి.

పచ్చ పెసల గొప్పతనం తెలిస్తే మీ డైట్‌లో చేర్చుకోకుండా ఉండలేరు.!

పచ్చ పెసలు భారతీయ ఆహార సంస్కృతిలో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ఇవి రుచికరమైన ఆహారమే కాదు, ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ప్రొటీన్లు, పీచు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలం. ఇవి శరీరానికి సమగ్ర పోషణను అందిస్తాయి. న్యూట్రిషన్‌తో నిండిన ఆహారంగా, ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో దోహదపడతాయి. పచ్చ పెసలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు 1. ప్రొటీన్ సమృద్ధి :పచ్చ పెసలు ప్రొటీన్ యొక్క సమృద్ధి శ్రోత. ఇది శరీర కణాల నిర్మాణం, మరమ్మతులకు ఉపయోగపడుతుంది. మాంసాహారాన్ని తీసుకోని వాళ్లకు ప్రొటీన్ అవసరాలను తీర్చడానికి ఇది ఉత్తమమైన ఆహారంగా పనిచేస్తుంది."రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!"2. జీర్ణశక్తిని పెంచుతుంది :పచ్చ పెసలలో అధికంగా ఉండే పీచు జీర్ణవ్యవస్థను శుభ్రపరచి, మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడానికి పచ్చ పెసలు ఉపయోగపడతాయి. 3. బరువు నియంత్రణ :పచ్చ పెసలు తేలికగా జీర్ణమయ్యే ఆహారం. ఇవి తక్కువ క్యాలరీలు కలిగి ఉండటంతో బరువు తగ్గించుకోవాలనుకునే వారి ఆహారంలో పచ్చ పెసలను చేర్చవచ్చు. ఇవి ఆకలి తగ్గించి, తృప్తిని కలిగిస్తాయి. 4. గుండె ఆరోగ్యం :పచ్చ పెసలలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఇవి గుండెకు చాలా మంచివి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల రిస్క్ తగ్గుతుంది. పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది? 5. డయాబెటిస్ నియంత్రణ:పచ్చ పెసలు గ్లైసేమిక్ ఇండెక్స్ తక్కువగా కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు పచ్చ పెసలను తీసుకోవడం ద్వారా గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంచవచ్చు. 6. చర్మానికి మెరుగైన ఆరోగ్యం :పచ్చ పెసలలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి చర్మానికి మిలమిలలును అందిస్తాయి. పచ్చ పెసల ముద్దను ముఖానికి పూస్తే మొటిమలు, చర్మపు ముడతలు తగ్గుతాయి. ఇది సహజమైన ఫేస్ ప్యాక్‌గా పనిచేస్తుంది. 7. శక్తి పెంపు:పచ్చ పెసలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇవి తినడం ద్వారా అలసట తగ్గి శక్తి నింపబడుతుంది. రోజువారీ దినచర్యల్లో శక్తివంతంగా ఉండటానికి ఇవి మంచి ఆహారంగా పనిచేస్తాయి."ఊదలు తింటే ఊబకాయం పరార్!.. ఇలా ట్రై చేస్తే చాలు..!"8. ఎముకల బలానికి :పచ్చ పెసలలో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నందువల్ల ఇవి ఎముకల బలానికి సహాయపడతాయి. ఇది ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సమస్యల రిస్కును తగ్గిస్తుంది. 9. రోగనిరోధక శక్తి పెంపు :పచ్చ పెసలలో ఉండే విటమిన్ అ మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా సంక్రమణల నుంచి కాపాడుతుంది. 10. గర్భిణీ స్త్రీలకు అనుకూలం :గర్భిణీ స్త్రీల కోసం పచ్చ పెసలు మంచి ఆహారంగా పరిగణించబడతాయి. ఇవి ఐరన్ మరియు ఫోలేట్‌ను అందిస్తాయి, ఇవి గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యం కోసం చాలా ముఖ్యమైనవి.పచ్చ పెసలు వంటలో వినియోగంపచ్చ పెసలను మొలకెత్తిన రూపంలో లేదా ఉడికించిన రూపంలో తీసుకోవచ్చు. పెసర పప్పు, పెసరట్టు, పెసలతో కూరలు , సలాడ్లు వంటి వివిధ రకాలుగా వీటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. పిండి లాంటి పదార్థాలకు పచ్చ పెసలు మిశ్రమంగా చేస్తే ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది.

పచ్చిగా తినకూడని ఆహారాలు ఇవే.. పొరపాటున తిన్నారో మీ పని అంతే!

ప్రతిరోజూ మనం తినే ఆహారంలో కొన్ని పదార్థాలను పచ్చిగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఇవి జీర్ణ సమస్యలు, ఆహార విషప్రయోగం వంటి అనేక సమస్యలకు కారణమవుతాయి. వీటిని ఉడికించడం లేదా ప్రాసెస్ చేయడం అవసరం. పచ్చిగా తినకూడని ముఖ్యమైన ఆహారాలు , వాటి ప్రభావాల గురించి వివరంగా తెలుసుకుందాం. 1. పచ్చి గుడ్లు : పచ్చి గుడ్లలో సెల్మొనెల్లా అనే బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇది ఆహార విషప్రయోగానికి దారితీస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా వల్ల జ్వరం, పొట్ట నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. గుడ్లను సరైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం ద్వారా ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. ంశ్రీబనీ ఖీవజీట "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" 2. పచ్చి మాంసం: పచ్చి మాంసంలో పరాన్నజీవులు ఉండే అవకాశం ఉంది. ఇవి జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తాయి. పచ్చి మాంసం తినడం వల్ల టేప్‌వార్మ్‌లు, రౌండ్‌వార్మ్‌లు వంటి పరాన్నజీవులు శరీరంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంటుంది. పచ్చి చేపల్లో పారా సైట్స్ , బాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఈ ఆహారం సరైన విధంగా ఉడికించకపోతే జీర్ణ సమస్యలు, ఆహార విషప్రయోగం జరుగుతుంది. 3. ముల్లంగి, పనసకాయలు : ఈ కూరగాయల్ని పచ్చిగా

తినడం వల్ల గ్యాస్ , కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. ముల్లంగిలో గోయిట్రోజెన్స్ అనే పదార్థం ఉంటుంది, ఇది థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. 4. పచ్చి ఆలూ, టమోటాలు: అన్నింటికీ అంతగా కనిపించని సోలానిన్ అనే టాక్సిన్ పచ్చి ఆలూ, పచ్చి టమోటాల్లో ఉంటుంది. ఇది నరాల సమస్యలు, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలకు కారణమవుతుంది. "పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?" 5. పచ్చి బీన్స్: పచ్చిగా తినే బీన్స్ లేదా కడలిపప్పు హైడ్రోజనిక్ యాసిడ్ కలిగి ఉండే అవకాశం ఉంది. పచ్చి బీన్స్ తినడం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. పప్పులను చక్కగా ఉడికించి తీసుకోవడం మంచిది. 6. పాలకూర : పచ్చి పాలకూరలో ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ రాళ్లను , మలబద్ధకాన్ని కలిగిస్తుంది. దీనిని తగిన విధంగా వండుకోవడం లేదా ఉడికించుకోవడం ద్వారా మేలవుతుంది. 7. పప్పు గింజలు : కొన్ని రకాల గింజలు పచ్చిగా తింటే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే, కొన్ని గింజలలో యాంటీన్యూట్రియెంట్స్ ఉంటాయి. ఇవి శరీరం ఆహారాన్ని సరిగ్గా శోషించుకోకుండా నిరోధిస్తాయి.'ఖాళీ కడుపుతో జీడిపప్పు తింటున్నారా? " ఎందుకు పచ్చిగా తినకూడదు? పచ్చి ఆహారంలో హానికరమైన బ్యాక్టీరియా ఉండే అవకాశం ఎక్కువ. ఈ బ్యాక్టీరియా వల్ల ఆహార విషం, జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. పచ్చి మాంసం, చేపల్లో పరాన్నజీవులు ఉండే అవకాశం ఉంది. ఈ పరాన్నజీవులు శరీరంలోకి ప్రవేశించి అనేక రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. కొన్ని ఆహార పదార్థాలలో విషపదార్థాలు ఉంటాయి. ఈ విషపదార్థాలు పచ్చిగా తింటే శరీరానికి హాని కలిగిస్తాయి. కొన్ని ఆహార పదార్థాలను పచ్చిగా తింటే జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేయదు. దీని వల్ల వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. జాగ్రత్తలు: పచ్చిగా తినకూడని ఆహారాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఈ ఆహారాలను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారాన్ని సరిగ్గా ఉడికించి తినడం చాలా ముఖ్యం. కూరగాయలు, ఇతర పదార్థాలను తినే ముందు సరైన రీతిలో శుభ్రపరచడం ముఖ్యం. ఆహార పదార్థాలను తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం ద్వారా టాక్సిన్లను తొలగించవచ్చు. గుడ్లు, చేపలు, మరియు మాంసం వంటి ఆహార పదార్థాలను సరైన విధంగా ఉడికించడం ఆరోగ్యానికి చాలా మంచిది.

పచ్చి పాలు ఎందుకు తాగకూడదో తెలుసా..?

పచ్చి పాలు అంటే పాశ్చరైజేషన్ ప్రక్రియకు గురికాని పాలు. అంటే వేడి చేయకుండా నేరుగా పశువు నుండి పితికే పాలు. కొంతమంది ఈ పాలు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నమ్ముతారు. అయితే, పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి కూడా తెలుసుకోవడం ముఖ్యం. పచ్చి పాల వల్ల కలిగే ప్రయోజనాలు (సాధారణ నమ్మకాలు) అధిక పోషకాలు: పాశ్చరైజేషన్ ప్రక్రియలో కొన్ని పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి పచ్చి పాలలో పాశ్చరైజ్డ్ పాల కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని నమ్ముతారు. ముఖ్యంగా విటమిన్లు మరియు ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయని భావిస్తారు. " శృంగారం తర్వాత అందరు చేసే తప్పులు ఇవే..!" ప్రతిరోధక శక్తి పెరుగుదల: పచ్చి పాలలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయని నమ్మకం. ఎముకల ఆరోగ్యం: పచ్చి పాలలో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలను బలపరుస్తుందని భావిస్తారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల నివారణ: కొందరు పచ్చి పాలలో ఉండే కొన్ని పదార్థాలు ఆటో ఇమ్యూన్ వ్యాధులను నివారిస్తాయని నమ్ముతారు. పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాలు పచ్చి పాలలో సాల్మొనెల్లా, ఈ.కోలి, లిస్టీరియా వంటి హానికరమైన బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా వల్ల ఆహార విషం, గర్భస్రావం, మెదడు వాపు వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. పచ్చి పాల ద్వారా కొన్ని వైరస్‌లు కూడా వ్యాపించే అవకాశం ఉంటుంది. పాశ్చరైజేషన్ ప్రక్రియ ద్వారా పాలలో

ఉండే హానికరమైన జీవులు నాశనమవుతాయి. పచ్చి పాలు తాగడం వల్ల ఈ జీవులు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యమైన విషయం: పచ్చి పాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అధికారికంగా నిరూపించబడిన శాస్త్రీయ ఆధారాలు చాలా తక్కువ. అయితే, పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అనేక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. కాబట్టి ఆరోగ్య నిపుణులు పచ్చి పాలు తాగడానికి సలహా ఇవ్వరు. పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. కాబట్టి ఆరోగ్యం కోసం పాశ్చరైజ్డ్ పాలను తాగడమే మంచిది. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

ఖాళీ కడుపుతో జీడిపప్పు తింటున్నారా?

జీడిపప్పులు పోషకాల గని. వీటిలో ప్రొటీన్లు, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో జీడిపప్పులు తినడం వల్ల శరీరానికి అనేక రకాలుగా లాభాలు చేకూరుతాయి. అయితే, ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, ఏదైనా ఆహారాన్ని తీసుకోవడానికి ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆరోగ్య ప్రయోజనాలు జీడిపప్పులో ఉండే కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఈ శక్తి మరింత త్వరగా అందుతుంది. దీనిలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి , చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జీడిపప్పులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో అతిగా తినడం నిరుత్సాహపడుతుంది. దీంట్లో ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి ఎముకలను బలపరుస్తాయి. జీడిపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" అంతే

కాకుండా జీడిపప్పులో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలోని ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. జీడిపప్పులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు ఎన్ని జీడిపప్పులు తినాలి? సాధారణంగా, ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 20-30 గ్రాముల జీడిపప్పులు తినవచ్చు. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఈ మొత్తం మారవచ్చు. అయితే జీడిపప్పుకు అలర్జీ ఉన్నవారు జీడిపప్పును తీసుకోకూడదు. బరువు పెరగడానికి ప్రయత్నిస్తున్నవారు జీడిపప్పును అధికంగా తీసుకోకూడదు. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు జీడిపప్పును తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఖాళీ కడుపుతో జీడిపప్పు తినడం వల్ల కడుపులో మంట లేదా అజీర్తి వచ్చే అవకాశం ఉంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. ఏదైనా ఆహారాన్ని తీసుకోవడానికి ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ " లివర్ ఆరోగ్యాన్ని కాపాడే సూపర్ ఫుడ్స్ ఇవే! " ఖనీలివతీవట ఃఎ జీడిపప్పు ఆరోగ్యకరమైన ఆహారం. కానీ, ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం.

స్పోర్ట్స్ న్యూస్

భారత జట్టులోకి కుమార్ కుశాగ్రా.. ఇషాన్ కిషన్ స్థానంలో..

న్యూజిలాండ్‌తో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. తొలి టీ20 మ్యాచ్‌లో తొడ కండరాల నొప్పి కారణంగా యంగ్ ప్లేయర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం బీసీసీఐ వైద్య బృందం అతడిని పర్యవేక్షిస్తుందని బోర్డు కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. మరోవైపు ఇషాన్‌కి ప్రత్యామ్నాయంగా యంగ్ వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్రా టీమిండియాలోకి ఎంపికయ్యాడు.ప్రస్తుతం క్రైస్ట్‌చర్చ్‌లో ఇండియా 'ఎ' జట్టుతో ఉన్న కుశాగ్రా త్వరలోనే ప్రధాన జట్టుతో కలవనున్నాడు. తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్‌కు గాయం కావడం వల్లే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సి వచ్చిందని భారత బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కొటక్ వెల్లడించారు. ఇషాన్ కనీసం ఒక మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం రెండో టీ20కి మాత్రమే కుశాగ్ర ఎంపికయ్యాడు. తదుపరి మ్యాచులకు మార్పులు జరుగనున్నాయి.మరోవైపు ఇషాన్ కిషన్ స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తుది జట్టులోకి అడుగుపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆసియా క్రీడల ఫైనల్ తర్వాత వైభవ్ మళ్లీ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోనూ బెంచ్‌కే పరిమితమైన ఈ యువ ఆటగాడికి ఇప్పుడు కీలక అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కిషన్ స్థానాన్ని భర్తీ చేస్తూ జట్టు విజయాల్లో వైభవ్ ఏ విధంగా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

చరిత్ర సృష్టించిన భారత సంతతి బాలిక శివానందన్!

చెస్‌లో భారత సంతతి బ్రిటన్ బాలిక బోధన శివానందన్ (11) చరిత్ర సృష్టించింది. ఇంటర్నేషనల్ మాస్టర్ (ఎం) హోదాను దక్కించుకున్న అతి పిన్నవయస్కురాలైన అమ్మాయిగా శివానందన్ రికార్డు సృష్టించింది. కేవలం 11 ఏళ్ల 7 నెలల16 రోజుల వయసులోనే ఈ ఘనతను సాధించింది. గతంలో ఈ రికార్డు చెస్ దిగ్గజం జుడిత్ పోల్గర్ పేరిట ఉండేది. 1988లో జుడిత్ పోల్గర్ ఈ అరుదైన ఘనత సాధించగా... దాదాపు 60 ఏళ్ల తర్వాత తాజాగా బోధన బద్దలు కొట్టింది. నెల క్రితం అతి పిన్న వయసులో

ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ (డబ్ల్యూజీఎం) ఘనతను సాధించిన బోధన.. తాజాగా ఐఎం సాధించడం ద్వారా మరో మైలురాయిని అందుకుంది.మొత్తం చెస్ చరిత్రలో (మహిళలు, పురుషులు కలిపి) ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ సాధించిన అతి పిన్న వయస్కుల్లో ఈ భారతీయ-బ్రిటన్ అమ్మాయి ఏడో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బోధన.. భారత స్టార్ ప్లేయర్ గుకేశ్(9వ స్థానం) రికార్డును కూడా వెనక్కి నెట్టింది. లండన్‌లోని హారోలో పెరిగిన బోధన.. పాఠశాల విద్యతో పాటు చెస్‌ను సమన్వయం చేసుకుంటూ ఈ అద్భుత విజయాన్ని సాధించడం విశేషం.బోధన తల్లిదండ్రులు తమిళనాడులోని తిరుచ్చి జిల్లాకు చెందినవారు. ఉపాధి నిమిత్తం 2007లో యూకేకి వలస వెళ్లగా.. లండన్‌లో జన్మించిన బోధన ఐదేళ్ల వయసులోనే చెస్ బోర్డుతో పరిచయం ఏర్పరచుకుంది. ఆ తర్వాత క్రమంగా ఆటపై మక్కువ పెంచుకుని అంచెలంచెలుగా ఎదిగింది. తన అతితక్కువ కెరీర్‌లో ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ (డబ్ల్యూఐఎం), ఉమెన్ ఫైడ్ మాస్టర్ (డబ్ల్యూఎఫ్ఎం) వంటి రికార్డులతో పాటు, గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన అతి పిన్న వయస్కురాలిగానూ ఆమె గుర్తింపు తెచ్చుకుంది. రాబోయే రోజుల్లో తాను గ్రాండ్‌మాస్టర్ (జీఎం) టైటిల్ కూడా సాధిస్తానని బోధన ధీమా వ్యక్తం చేసింది. ఈ చిన్నారి విజయాలపై క్రీడా ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్‌గా కీరన్ పోలార్డ్

ముంబై: ముంబై ఇండియన్స్ టీ20 జట్టుకు హెడ్‌కోచ్‌గా కీరన్ పోలార్డ్ నియమితుడయ్యాడు. ఐపీఎల్ 2027 సీజన్ నుంచి వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆ బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. గతంలో ప్లేయర్‌గా, బ్యాటింగ్ కోచ్‌గా ముంబై ఇండియన్స్‌కు పోలార్డ్ సేవలు అందించాడు. ఇక నుంచి అతను ప్రధాన కోచ్‌గా తన విధులను చేపట్టనున్నాడు. హెడ్ కోచ్ బాధ్యతల నుంచి మహేళ జయవర్దనే తప్పుకోవడంతో.. అతని స్థానంలో పోలార్డ్‌కు పదోన్నతి కల్పించారు. ప్లేయర్ నుంచి కోచ్ స్థాయికి పోలార్డ్ ఎదిగినట్లు ముంబై జట్టు తన ప్రకటనలో పేర్కొన్నది. 2009-2010 సీజన్ నుంచి 2022 సీజన్ వరకు అతను ముంబై జట్టులో ప్లేయర్‌గా కొనసాగాడు. ఐపీఎల్‌లో ముంబై తరపున 189 మ్యాచ్‌లు ఆడిన పోలార్డ్ .. వాటిల్లో 147.32 స్ట్రయిక్ రేట్‌తో 3412 రన్స్ చేశాడు. అతని బ్యాటింగ్ యావరేజ్ 28.67గా ఉన్నది. అతని ఖాతాలో 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లో అతను 69 వికెట్లు తీసుకున్నాడు. కెరీర్ బెస్ట్ 4-44గా ఉంది.22 ఏళ్ల వయసులో పోలార్డ్ ముంబై జట్టులో చేరాడని, 16 ఏళ్లుగా అతను తమ కుటుంబంలో సభ్యుడిగా మారారని, ప్లేయర్‌గా ఎన్నో అద్భుత క్షణాలను అందించాడని, కోచ్‌గా తన అనుభవాలను పంచాడని, హెడ్‌కోచ్‌గా ఇప్పుడు పోలార్డ్ కొత్త బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని ముంబై ఇండియన్స్ జట్టు కో-ఓనర్ నీతా అంబానీ తన ప్రకటనలో పేర్కొన్నారు. హెడ్‌కోచ్ బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నట్లు పోలార్డ్ తెలిపాడు.

ఓడిపోయే మ్యాచ్‌లో టీమిండియాను గెలిపించిన తెలుగోళ్లు!

న్యూజిలాండ్ పర్యటనలో భారత్ జోరు కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా క్రైస్ట్‌చర్చ్ వేదికగా శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.తెలుగు తేజాలు తిలక్ వర్మ(26 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 26 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో అదిరిపోయే విజయాన్ని అందించారు. ఓటమి ఖాయమనుకున్న ఈ మ్యాచ్‌లో 69 పరుగుల అజేయ భాగస్వామ్యంతో గట్టెక్కించారు. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. గ్లేన్ ఫిలిప్స్(43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 70), బెవాన్ జాకోబ్స్(46 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(2/33) రెండు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్(1/50), ప్రిన్స్ యాదవ్(1/30), నితీష్ కుమార్ రెడ్డి(1/31)తలో వికెట్ పడగొట్టారు.అనంతరం భారత్ 19.5 ఓవర్లలో 6 వికెట్లకు 181 పరుగులు చేసి గెలుపొందింది. తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు నమన్ ధీర్(17 బంతుల్లో ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) రాణించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(4/21) నాలుగు వికెట్లు తీయగా.. జాకోబ్ డఫీ, నాథన్ స్మిత్ తలో వికెట్ తీసారు.181 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. తొలి వికెట్‌కు 40 పరుగులు జోడించిన అనంతరం సంజూ శాంసన్(14) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ స్థానంలో బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ(4) తీవ్రంగా నిరాశపర్చాడు. దాంతో భారత పరుగుల వేగం తగ్గింది. దూకుడుగా ఆడే క్రమంలో అభిషేక్ శర్మ(27) ఔటవ్వగా.. శ్రేయస్ అయ్యర్(7) సాంట్నర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. డారిల్ మిచెల్ అద్భుతమైన రిలే క్యాచ్‌కు అక్షర్ పటేల్(11) వెనుదిరగడంతో భారత్ 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.ఈ పరిస్థితుల్లో నమన్ ధీర్, తిలక్ వర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా నమన్ ధీర్ భారీ సిక్సర్లతో బ్యాటర్లపై ఒత్తిడి తగ్గించాడు. కానీ అతన్ని సాంట్నర్ ఔట్ చేయడంతో భారత్ ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. కానీ నితీష్ రెడ్డి సాయంతో తిలక్ వర్మ జట్టును విజయం దిశగా నడిపాడు. జాకోబ్ డఫీ వేసిన 17వ ఓవర్‌లో నితీష్ రెడ్డి సిక్స్ బాదదగా.. తిలక్ వర్మ రెండు బౌండరీలు కొట్టి 17 పరుగులు పిండుకున్నాడు. ఈ ఓవర్‌తో భారత్‌కు మూమెంటమ్ లభించింది.

ప్రపంచ రికార్డు.. ఫీల్డింగ్‌లో తిలక్ వర్మ సంచలనం

భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో ఓ అరుదైన ఘనతను అందుకున్నాడు. అయితే ఈ రికార్డు బ్యాటింగ్‌లో కాదు.. ఫీల్డింగ్ కావడం విశేషం. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఆటగాడిగా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు.మ్యాచ్ ఆరంభంలోనే న్యూజిలాండ్ బ్యాటర్లు టిమ్ సీఫర్ట్, డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌లను తిలక్ అందుకున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సీఫర్ట్‌ను, భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో మిచెల్‌ను పెవిలియన్‌కు పంపడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ రెండు క్యాచ్‌లతో ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తిలక్ ఖాతాలో మొత్తం 26 క్యాచ్‌లు చేరాయి. దీంతో ఇండోనేషియా ఆటగాడు డానిల్సన్ హోవే పేరిట ఉన్న 25 క్యాచ్‌ల రికార్డును తిలక్ అధిగమించాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. 181 పరుగుల లక్ష్య ఛేదనకి దిగిన భారత్.. ఈ వార్త రాసే సమయానికి 7 ఓవర్లకు భారత్ 2 వికెట్ల నష్టానికి 47 పరుగులు చేసింది. సంజు శాంసన్(14), వైభవ్ సూర్యవంశీ(4) పూర్తిగా నిరాశపర్చారు.

న్యూజిలాండ్‌తో రెండో టీ20: భారత్ టార్గెట్ ఎంతంటే?

క్రైస్ట్‌చర్చ్ వేదికగా న్యూజిలాండ్-భారత్ జట్లు రెండో టీ20లో తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. భారత్‌కు 181 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. గ్లెన్ ఫిలిప్స్(70; 43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), జాకబ్స్(58; 46 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలు చేశారు. మిగతా బ్యాటర్లంతా స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరారు.ఓపెనర్ టిమ్ సీఫర్ట్(7), ఫిన్ అలెన్(16), డారెల్ మిచెల్(6), మిచెల్ శాంట్నర్(4×), బ్రేస్‌వెల్(10) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 2, భువనేశ్వర్ కుమార్, ప్రిన్స్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి తలొక వికెట్ పడగొట్టారు. ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 1-0 తేడాతో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్.. ముంబై ఇండియన్స్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు..

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు కొత్త ప్రధాన కోచ్‌గా వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌ను నియమించింది. ఇప్పటివరకు ముంబై జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన పొలార్డ్‌కు ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించింది. ఇటీవల మహేల జయవర్ధనే హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో ముంబై ఇండియన్స్ ఈ నిర్ణయం తీసుకుంది ముంబై ఇండియన్స్‌తో పొలార్డ్ కు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆటగాడిగా ఆ జట్టు తరపున ఎన్నో విజయాల్లో పొలార్డ్ కీలక పాత్ర పోషించాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తాజాగా ప్రధాన కోచ్‌గా పదోన్నతి పొందాడు. ముంబై ఇండియన్స్ జట్టు సంస్కృతి, ఆటగాళ్ల సామర్థ్యాలు, ఐపీఎల్ పోటీ తీరుపై పొలార్డ్‌కు మంచి అవగాహన ఉంది. ఆటగాడిగా, బ్యాటింగ్ కోచ్‌గా సంపాదించిన అనుభవం కొత్త బాధ్యతల్లో ఉపయోగపడుతుందని జట్టు యాజమాన్యం భావిస్తోంది.ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్‌గా మహేల జయవర్ధనే తన బాధ్యతల నుంచి అక్టోబర్ 17న తప్పుకున్నాడుదీంతో 2027 సీజన్‌కు ముందు జట్టు కొత్త కోచ్‌ను నియమించాల్సి వచ్చింది. జయవర్ధనే గతంలో 2017 నుంచి 2022 వరకు ముంబై ఇండియన్స్‌కు ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. జయవర్ధనే ఆధ్వర్యంలో ముంబై జట్టు 2017, 2019, 2020 సీజన్లలో ఐపీఎల్ టైటిళ్లు సాధించింది. 2024లో తిరిగి ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముంబై 2025లో క్వాలిఫయర్-2 వరకు చేరింది. అయితే, 2026 సీజన్‌లో జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.

భువనేశ్వర్ కుమార్ రీఎంట్రీపై దినేశ్ కార్తీక్ కీలక వ్యాఖ్యలు..

దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు తొలి మ్యాచ్‌లోనే నిరాశ ఎదురైంది. న్యూజిలాండ్‌తో గురువారం జరిగిన తొలి టీ20 మ్యాచ్ ద్వారా భువీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో, 2022 తర్వాత మళ్లీ భారత జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అయితే, అతని రీఎంట్రీ మ్యాచ్ మాత్రం ఆశించిన స్థాయిలో సాగలేదు.ఈ మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ తన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 49 పరుగులు సమర్పించుకుని వికెట్లేమీ పడగొట్టలేదు. ముఖ్యంగా అతను రెండు నో-బాల్స్ వేయడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఈ నేపథ్యంలో భువీ రీఎంట్రీపై టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సాధారణంగా భువీ నో-బాల్స్ వేసే బౌలర్ కాదని, మ్యాచ్‌లో ఒత్తిడి లేదా శారీరకంగా తాను పూర్తిగా సిద్ధంగా లేకపోవడం వల్లే ఇది జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డాడు. తొలి, ఆఖరి ఓవర్లు బాగానే వేసినప్పటికీ, మధ్యలో వేసిన ఓవర్లలో

నో-బాల్స్ రావడం వల్ల భారీగా పరుగులు వచ్చాయని కార్తీక్ తెలిపాడు. న్యూజిలాండ్ మ్యాచ్‌లో భువీ తన స్థాయి ఆట ఆడలేదని ఈ మాజీ క్రికెటర్ అభిప్రాయపడ్డాడు.అయితే ఒకవైపు భువీని విమర్శిస్తూ, మరోవైపు అతడికి మద్దతుగా నిలిచాడు. ఒకే మ్యాచ్‌తో సీనియర్ ఆటగాడిని అంచనా వేయవద్దని, అభిమానులు భువీకి కాస్త మద్దతుగా నిలవాలని కార్తీక్ కోరాడు. సుమారు నాలుగేళ్ల తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నందున అతనికి కొంత సమయం ఇవ్వాలని సూచించాడు.

శ్రీచక్ర

ఆదివారం,25-10-2026

సినిమా

కీర్తి సురేష్ 'అక్క' ట్రైలర్.. అస్సలు ఊహించిన యాంగిల్!

ఒకప్పుడు పక్కింటి అమ్మాయిలా కనిపించారు.. 'మహానటి'గా మెప్పించారు.. ఇప్పుడు మాత్రం చేతిలో తుపాకీ పట్టుకొని సవాల్ విసురుతున్నారు. తన మాటే శాసనం కావాలనే లెక్కతో కనిపిస్తున్నారు. ఇదంతా చూస్తుంటే స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ లో ఇలాంటి యాంగిల్ కూడా ఉందా అనిపిస్తోంది. ఆమె లీడ్ రోల్ లో నటించిన 'అక్క' వెబ్ సిరీస్ ట్రైలర్ చూస్తే కచ్చితంగా అదే ఫీలింగ్ వస్తుందని చెప్పాలి. ఇప్పటివరకు చూసిన కీర్తికి, ఇందులో కనిపిస్తున్న అప్పీయరెన్స్ కు చాలా డిఫరెన్స్ ఉందని చెప్పాలి. అయితే కీర్తి సురేష్, రాధికా ఆప్టే లీడ్ రోల్స్ లో నటించిన 'అక్క' వెబ్ సిరీస్ అక్టోబర్ 30 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. యష్ రాజ్ ఫిల్మ్స్ కు చెందిన వైఆర్ఎఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రొడ్యూస్ చేసిన ఆ సిరీస్ కు ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహించారు. రీసెంట్ గా విడుదలైన ట్రైలర్ లో ఇద్దరు మహిళల మధ్య జరిగే పవర్ వార్ ను చూపించారు. వెబ్ సిరీస్ స్టోరీ 1985 నాటి నేపథ్యంలో పెర్నూరు అనే కల్పిత ప్రాంతంలో సాగుతుంది. ఇక్కడ దాదాపు 800 ఏళ్లుగా మహిళలదే డామినేషన్. కుటుంబాలు, వ్యాపారాలు అన్నీ వారి చేతుల్లోనే ఉంటాయి. ఆ వరల్డ్ లో టాప్ ప్లేస్ లో ఉండే మహిళను 'అక్క"అని పిలుస్తారు. అలాంటి ఏరియాను తన కంట్రోల్ లో ఉంచుకున్న భవాని రోల్ లో కీర్తి కనిపిస్తున్నారు. తన పవర్ కాపాడుకోవడానికి ఆమె ఎంతకైనా సిద్ధపడేలా కనిపిస్తోంది. అయితే భవాని డామినేషన్ కు రుద్ర రూపంలో సవాల్ ఎదురవుతుంది. ఆ రోల్ రాధికా ఆప్టే పోషించారు. భవాని వరల్డ్ ను సొంతం చేసుకోవాలని చూస్తుంటారు. దీంతో ఇద్దరి మధ్య వార్ మొదలవుతుంది. ఒకరు తమ అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తే.. మరొకరు ఆ ప్లేస్ ను దక్కించుకోవాలని ప్రయత్నిస్తారు. చివరకు వారిద్దరలో ఎవరు పైచేయి సాధిస్తారన్నదే స్టోరీలో మెయిన్ ఎలిమెంట్.సాధారణంగా గ్యాంగ్ స్టర్ స్టోరీల్లో జెంట్స్ డామినేషన్ ఎక్కువగా

కనిపిస్తుంది. కానీ 'అక్క'లో మహిళలే గ్యాంగ్స్ నడిపిస్తూ, బిజినెస్ లను కంట్రోల్ చేస్తూ, తమ అధికారాన్ని కాపాడుకునేందుకు పోరాడుతున్నారు. ఆ కొత్త వరల్డ్ స్టోరీకి స్పెషాలిటీనే తీసుకొస్తోంది. తుపాకులు, పోరాటాలు, విలన్ల మధ్య వార్స్ తో ట్రైలర్ లో యాక్షన్ కు ఇంపార్టెన్స్ ఇచ్చారు. పవర్, ట్రస్ట్, లెగసీ చుట్టూ కథను నడిపిస్తున్నట్లు కనిపిస్తోంది. ది ట్రైటర్స్ తెలుగు కంటెస్టెంట్స్ ఫల్గుణి, విష్ణుతో తుపాకీ చిట్‌చాట్ ఇక కీర్తి సురేష్ 'అక్క'లో కనిపిస్తున్న భవాని రోల్ మాత్రం ఆమెకు కొత్త. కేవలం మాటలతోనే కాకుండా, తన చేతలతోనూ డామినేషన్ చూపించే మహిళగా కనిపిస్తున్నారు. తనలోని మరో యాంగిల్ ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నారు. ట్రైల ర్‌లో కనిపించిన ఆ కొత్త అవతార్ సిరీ స్‌పై హైప్ పెంచుతోంది. అయితే, భవాని పాత్రలో కీర్తి ఎంతగా మెప్పిస్తారు.. రుద్రతో వార్ ఎలాంటి ట్విస్టులు తీసుకుంటుందనేది అక్టోబర్ 30న తేలనుంది.

టాలీవుడ్‌లో కన్నడ భామల ప్రయాణం!

: తెలుగు చలనచిత్ర పరిశ్రమ నిత్యం కొత్తదనానికి.. ఇతర భాషల నుంచి వచ్చే వైవిధ్యమైన ప్రతిభకు ఆప్యాయంగా స్వాగతం పలుకుతూనే ఉంటుంది. ముఖ్యంగా కన్నడ చిత్రసీమ నుంచి టాలీవుడ్‌కు వచ్చిన నటీమణులు ఇక్కడ సాధించిన విజయం.. సృష్టించిన ఇంపాక్ట్ సామాన్యమైనది కాదు. దశాబ్దాలుగా కన్నడ భామలు తెలుగు తెరకు పరిచయమై అందచందాలు.. నటనతో స్టార్ హోదాను సొంతం చేసుకుంటూ టాలీవుడ్‌లో తిరుగులేని ముద్ర వేశారు. కన్నడ నాట జన్మించి టాలీవుడ్‌ను ఏలిన భామల్లో మొదటి వరుసలో నిలుస్తారు అనుష్క శెట్టి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'సూపర్' చిత్రంతో పరిచయమైన అనుష్క అటుపై 'అరుంధతి', 'బాహుబలి' వంటి పాన్-ఇండియా చిత్రాలతో లేడీ సూపర్ స్టార్‌గా ఎదిగారు. స్వీటీ బాటలోనే అడుగుపెట్టిన రష్మిక మందన 'ఛలో', 'గీత గోవిందం' చిత్రాలతో నేషనల్ క్రష్‌గా మారింది. 'పుష్ప' సిరీస్‌తో గ్లోబల్ స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే అందరికీ తక్షణమే స్టార్‌డమ్ దక్కలేదు. పాన్-ఇండియా సంచలనం 'కేజీఎఫ్' సిరీస్‌తో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో బిజీ కాలేదు. అలాగే 'అమిగోస్', 'నా సామిరంగా' వంటి చిత్రాలలో అందం, అభినయంతో ఆకట్టుకున్న ఆషికా రంగనాథ్ కు మంచి నటిగా ప్రశంసలు అందుకున్నా? స్టార్ హీరోయిన్ రేంజ్ ఆఫర్లు దక్కించుకోవడానికి ఇంకా కష్టపడాల్సి వస్తోంది. ప్రస్తుతం కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ దృష్టిని ఆకర్షిస్తున్న భామల్లో రుక్మిణి వసంత్ అగ్రస్థానంలో ఉన్నారు. 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంతో తన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసిన భామ ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటోంది. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో ఒక విజయం సాధిస్తే వరుసగా ఆఫర్లు క్యూ కట్టేవి. కానీ ప్రస్తుత డిజిటల్ యుగంలో కాస్టింగ్ సమీకరణాలు.. కాంబినేషన్ క్రేజ్ .. కథల ఎంపిక విధానం పూర్తిగా మారిపోయాయి. గ్లామర్‌తో పాటు కథకు సరిపోయే విలక్షణమైన పాత్రలు ఎంచుకుంటేనే సుదీర్ఘ కాలం నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది. పోటీ పెరిగిన నేపథ్యంలో ప్రతి సినిమా కూడా ఓ కొత్త పరీక్షగానే మారుతోంది. ఏది ఏమైనా? టాలీవుడ్‌లో కన్నడ భామల హవా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రాబోయే పెద్ద సినిమాలలో నటిస్తున్న శ్రీనిధి శెట్టి, ఆషికా రంగనాథ్ , రుక్మిణి వసంత్ వంటి యంగ్ బ్యూటీస్ సరైన కమర్షియల్ హిట్ పడితే స్టార్ హీరోయిన్ల లీగ్‌లో చేరడరి స్తోంది. పరిశ్రమలో మారుతున్న ట్రెండ్స్‌ను ఫాలో అవుతూ భవిష్యత్ లో టాలీవుడ్‌లో ఎలాంటి విజయాలు నమోదు చేస్తారో చూడాలి.

స్టార్ హీరోయిన్లు తప్ప మిగిలిన వారికి భద్రత ఏది?

పరిశ్రమలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. కమర్షియల్ సినిమాలతో పాటు కాన్సెప్ట్ ఓరియంటెడ్ చిత్రాలు, ఓటీటీ ప్రాజెక్టులతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భామ తాజాగా బాలీవుడ్ పరిశ్రమలో మహిళల స్థితిగతులు.. అవకాశాల విషయంలో సాగుతున్న వివక్షపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ ఉన్న కొద్దిమంది తప్ప మిగిలిన నటీనటులకు ఎలాంటి భద్రత .. స్థిరత్వం లేదని చేసిన వ్యాఖ్యలు బాలీవుడ్‌తో పాటు దక్షిణాది చిత్రసీమలోనూ చర్చనీయాంశంగా మారాయి. సినిమా పరిశ్రమలో మహిళా నటులకు ఉన్న పరిస్థితులపై మాట్లాడిన రాధికా ఆప్టే అక్కడ కేవలం అగ్ర నటీమణులకు మాత్రమే ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. 'బాలీవుడ్‌లో అలియా భట్, దీపికా పదుకొణె వంటి కొద్దిమంది టాప్ హీరోయిన్లు మాత్రమే సురక్షితమైన స్థానంలో ఉన్నారు. వారు ఎలాంటి సినిమా ఎంచుకున్నా? వారి కెరీర్‌కు .. మార్కెట్‌కు వచ్చే ముప్పేమీ ఉండదు. వారి ఇమేజ్.. వ్యాపార కోణం వారిని సురక్షితంగా ఉంచుతాయి' అని రాధిక అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. అగ్ర నటీమణుల మినహా మిగిలిన ప్రతిభావంతులైన నటీనటులకు ఇండస్ట్రీలో ఎలాంటి భద్రత లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి ప్రతిభ ఉన్నా? సోషల్ మీడియా ఫాలోయింగ్ .. బాక్సాఫీస్ లెక్కల ఆధారంగానే అవకాశాలు నిర్ణయించబడుతున్నాయని ఆరోపించారు. నిర్మాతలు .. దర్శకులు కేవలం వ్యాపార కోణంలోనే ఆలోచిస్తున్నారని.. నటనకు ప్రాధాన్యత ఇచ్చే కథలు

వచ్చినా? వాటికి సరైన బడ్జెట్ లేదా ప్రమోషన్ లభించడం లేదని రాధిక ఆవేదన చెందారు. సినీ రంగాన్ని వ్యాపార వ్యవస్థగా మాత్రమే చూస్తున్నారే తప్ప కళకు ఇచ్చే గౌరవం క్రమంగా తగ్గిపోతోందని రాధిక విమర్శించారు. అవకాశాలు ఇచ్చే విషయంలో నటీనటుల వయస్సు, గ్లామర్, మార్కెట్ క్రేజ్ వంటి అంశాలనే ప్రామాణికంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో నటనపై ఆధారపడి జీవించే అనేకమంది నటీనటులు ప్రతిరోజూ అభద్రతా భావంతో బతకాల్సి వస్తోందని.. పరిశ్రమలో నిలదొక్కుకోవడం రోజురోజుకూ సవాలుగా మారుతోందన్నారు. కొత్త కథలకు గొప్ప అవకాశాలు ఇచ్చేవని కానీ ఇప్పుడు అక్కడ కూడా పెద్ద సిని మాల ట్రెండ్.. స్టార్ వ్యాల్యూనే ఏలుతోందని రాధిక వ్యాఖ్యానించారు. ఇండిపెండెంట్ సినిమాలు..వైవిధ్యమైన పాత్రలకు ఓటీటీల్లో కూడా పూర్వపు స్థానం దక్కడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

ఇకపై నైజాం, సీడెడ్ కాదు.. మరి అందరూ ఫాలో అవ్వాలంటే..

మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడినప్పుడు నైజాం, సీడెడ్ అనే పదాలు తరచూ వినిపిస్తుంటాయి. ఏ సినిమా ఏ ప్రాంతంలో ఎంత వసూలు చేసింది, ఎక్కడ ఎక్కువ కలెక్షన్లు వచ్చాయనే చర్చల్లో తెలంగాణ ప్రాంతాన్ని నైజాం అని, రాయలసీమ ప్రాంతాన్ని సీడెడ్ అని పిలవడం కామన్ గా మారిపోయింది. అయితే, తెలుగు సినిమా మార్కెట్ రేంజ్ మారుతున్నా.. ఆ వర్డ్స్ మాత్రం అలాగే కంటిన్యూ అవుతున్నాయి. ఇప్పుడు వీటి ప్లేస్ లో మన ప్రాంతాల పేర్లను వాడాలనే డిబేట్ సోషల్ మీడియాలో మొదలైంది. రీసెంట్ గా దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ చేసిన కామెంట్స్ తో ఆ విషయం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. మరి ఆ ఛేంజ్ మార్పు నిజంగా రావాలంటే ఏం చేయాలి, ఆ వర్డ్స్ ఎందుకు కంటిన్యూ చేయకూడదనే విషయంపై అనేక మంది నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు నైజాం అనేది గతంలో హైదరాబాద్ ను పాలించిన నైజాం రాజుల పేరుతో లింక్ అయ్యి ఉంది. సీడెడ్ అనే వర్డ్ కూడా బ్రిటిష్ పాలన కాలంలో ప్రాంతాలకు సంబంధించిన హిస్టరీని గుర్తుచేస్తుంది. ఆ పేర్లకు పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ ఉన్నప్పటికీ, నేటి ప్రాంతాల గుర్తింపును రిఫ్లెక్ట్ చేసేలా పేర్లను వాడవచ్చునేది రాహుల్ సాంకృత్యాన్ అభిప్రాయం. అనంతపురంలో జరిగిన రణబాలి ఈవెంట్ లో ఆయన ఆ అంశాన్ని ప్రస్తావించారు. నైజాం, సీడెడ్ అనే పదాల స్థానంలో తెలంగాణ, రాయలసీమ అనే పేర్లు వాడటం మొదలుపెడితే ఆ ఛేంజ్ ప్రేక్షకులకు కూడా త్వరగా అలవాటవుతుంది. అయితే, ఒకరిద్దరు కొత్త పేర్లు వాడినంత మాత్రాన ఆ పద్ధతి మారదు. సినిమా ఇండస్ట్రీలోని అన్ని వర్గాలు ఒకే నిర్ణయానికి రావాలి. ముందుగా మూవీ నిర్మాణ సంస్థలు తమ పోస్టర్లు, కలెక్షన్ల ప్రకటనల్లో తెలంగాణ, రాయలసీమ పేర్లను ఉపయోగించవచ్చు.సాధారణంగా ప్రేక్షకులు సినిమా వసూళ్ల గురించి తెలుసుకునేది ఇలాంటి అనౌన్స్మెంట్లు ద్వారానే. అందులో కొత్త పేర్లు కనిపిస్తే క్రమంగా వాటి యూజ్ పెరుగుతుంది. అలాగే, బాక్సాఫీస్ లెక్కలు చెప్పే ట్రేడ్ పండితులు, సినిమా వార్తలు అందించే మీడియా సంస్థలు కూడా ఆ ఛేంజ్ కు సహకరించాలి. ఇప్పటివరకు వాడుతున్న పదాలకు బదులుగా కొత్త పేర్లను ఉపయోగిస్తే ప్రేక్షకులకు కూడా వాటిపై అవగాహన పెరుగుతుంది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వంటి సంస్థలు కూడా ఆ విషయంపై డిస్కస్ చేసి అందరికీ ఉపయోగపడేలా ఒక సాధారణ పద్ధతిని తీసుకురావచ్చు. అయితే, ప్రాంతాల పేర్లు మార్చడం ఒక్కటే సరిపోదు. డిస్ట్రిబ్యూషన్ రైట్స్, కలెక్షన్ల లెక్కలు, బిజినెస్ అగ్రిమెంట్స్ లో కూడా అవే వర్డ్స్ ఉండేలా చూడాలి. అప్పుడే ఆ ఛేంజ్ కేవలం మాటలకే పరిమితం కాకుండా, సినిమా ట్రేడ్ లోనూ అమలవుతుంది. ఇక టాలీవుడ్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటున్న సమయంలో, మన ప్రాంతాల పేర్లకు కూడా ఇంపార్టెన్స్ ఇవ్వాలనే ఆలోచన చర్చకు రావడం మంచి విషయమే. రాహుల్ లేవనెత్తిన ఆ అంశంపై ఇండస్ట్రీ పెద్దలు ఎలా స్పందిస్తారనేది చూడాలి. అందరూ ఒకే నిర్ణయంతో ముందుకు వస్తే, ఫ్యూచర్ లో నైజాం, సీడెడ్ అనే పదాలకు బదులుగా తెలంగాణ, రాయలసీమ పేర్లు వినిపించే అవకాశం ఉంటుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**